

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 29 మే 2025 13 పేజీలు


## లాభాసాటి వ్యాపార గ్రౌండిగ్‌కు
# పటిష్ఠ కార్యాచరణ అమలు



- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- లబ్ధిదారులకు వ్యాపార నైపుణ్యాలపై సంపూర్ణ శిక్షణ
- జూన్ 2 నాడు యువ వికాసం లబ్ధిదారులకు పొసిడింగ్స్ పంపిణీ
- రాజీవ్ యువ వికాసం అమలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన డిప్యూటీ సీఎం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాజీవ్ యువ వికాసం పథకం క్రింద లాభసాటి వ్యాపార యూనిట్ల గ్రౌండిం గ్ జరిగేలా పటిష్ఠ కార్యాచరణ అమలు చేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం రాజీవ్ యువ వికాసం అమలుపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణారావు హైదరాబాద్‌లోని సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొన్నారు.రాజీవ్ యవ వికాసం పథకం అమలుకు సంబంధించి చేపట్టిన చర్యలను అధికారులు వివరించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గతంలో ప్రభుత్వాలు కార్పొరేషన్ ద్వారా మొక్కుబడిగా పథకాలు అమలు చేశాయని, తమ ప్రభుత్వం (మిగతా 2లో)



## మండలాల మార్పుతో
# రేషన్.. పరేషాన్



- నూతన రేషన్ కార్డుల్లో మార్పుల చేర్పుల ప్రక్రియ ప్రయాసే
- కాళ్ళు అరిగేలా తిరుగుతున్న గ్రామస్థులు
- సమస్యను పరిష్కరించాలని కోరుతున్న మూడు గ్రామాల ప్రజలు

**సూర్య ఎండపల్లి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు మూడు గ్రామాల ప్రజలకు అందరి ద్రాక్ష గానే మిగిలా యని గ్రామస్తులు వాపోతున్నారు. వివరాల్లోకి వెళితే ,గతంలో ఉమ్మడి వెల్గటూర్ మండలంలో




ముంజం పల్లి మారేడుపల్లి ఉండెడ, గ్రామాలు ఉండేవి. జిల్లాల పునర్విభజన అనంతరం మూడు గ్రామాలను పెద్దపెల్లి జిల్లాలో కలుపుతూ పాలకుర్తి నూతన మండలం గా ఏర్పాటు చేశా రు. అప్పటినుండి పాలకుర్తి మండల కేంద్రంగా సేవలు అందేవి.తెలంగాణ ప్రభుత్వం నూతన మండలాలను ఏర్పాటు చేసే క్రమంలో ఉమ్మడి వెల్గటూర్ మండలం నుండి ఎండపల్లి మండలం నూతనంగా ఆవిర్భవించడంతో ఆ మూడు గ్రామాలను తిరిగి ఎండపల్లి మండలంలో కలుపుతూ తూతూ మంత్రంగా రెవిన్యూ సేవ లను ప్రారంభించారు. రెవిన్యూ సేవలు ఒకటే ప్రారంభించడంతో మిగతా సేవలు పూరి స్థాయిలో (మిగతా 2లో)

## పేద ప్రజల ఆత్మగౌరవం నింపేందుకే
# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం




2లో **సూర్య బోయినపల్లి..**

- గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో ఒక ఇల్లు కూడా నిర్మించలేదు
- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

# రాజన్న హుండీ ఆదాయం 1.44 కోట్లు

**సూర్య, వేములవాడ**

రాజన్న ఆలయ 13 రోజుల హుండీ ఆదాయంను బుధవారం రోజు లెక్కింపు నిర్వహించారు. రూ. 1,44,25,031 రూపాయలు, బంగారం 107 గ్రాముల 500 మిల్లి గ్రాములు, వెండి 07 కిలోల 900 గ్రాములు వచ్చినట్లు కార్యనిర్వహణాధికారి వినోద్ తెలిపారు. ఏసీ కార్యాలయ పరిశీలకులు సత్యనారాయణ, ఏఈఓలు, పర్యవే క్షకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ఎస్పీఎఫ్, హోమ్ గార్డు సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చూసారు.ఇట్టి హుండీ కౌంటింగ్‌లో శివరామకృష్ణ భజన మండలి వారు పాల్గొన్నారు.



## రాజన్న సిరిసిల్ల జిల్లాలో
# రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు

- ఇప్పటిదాకా 2,49,372మెట్రిక్ టన్నుల సేకరణ
- తుదిదశకు ధాన్యం కొనుగోళ్లు, 133 కేంద్రాల మూసివేత
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య రాజన్న సిరిసిల్ల**

జిల్లాలో యాసంగి సీజన్‌కు సంబంధించి దాన్యం కొనుగోలు రికార్డు స్థాయిలో కొనసాగుతున్నాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో యాసంగి సీజన్ వడ్ల సేకరణ కోసం మొత్తం 242 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఈ నెల 28 వరకు జిల్లాలోని 37,223 మంది రైతుల నుంచి 578 కోట్ల విలువైన 2,49, 372మెట్రిక్ టన్నుల దాన్యం కొను గోలు చేశామని పేర్కొన్నారు. వీటిలో 2,16,258 మెట్రిక్ టన్నుల ధాన్యం వివరాలు ఆన్లైన్ చేశామని, 34,479 మంది రైతుల ఖాతాలో 447 కోట్ల రూపాయలు జమ అయ్యాయని వెల్లడించారు. మిగతా రైతుల బ్యాంకు



ఖాతాలో త్వరలో డబ్బులు జమ కానున్నట్లు కలెక్టర్ తెలిపారు. ధాన్యం సేకరణ తుది దశకు వచ్చిందని, జిల్లాలోని 133 కొనుగోలు కేంద్రాలను మూసివేసినట్లు వెల్లడించారు చివరి గింజ వరకు దాన్యం సేకరిస్తామని స్పష్టం చేశారు. రైతులెవరూ ఆందోళన చెందవద్దని (మిగతా 2లో)

# పేద ప్రజల ఆత్మగౌరవం నింపేందుకే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

## - గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో ఒక ఇల్లు కూడా నిర్మించలేదు
## - చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య, బోయినపల్లి..**

పేద ప్రజల ఆత్మగౌరవం నింపేందుకే అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రభుత్వం చేపట్టిందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలో రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమాని కిముఖ్యఅతిథిగా హాజరైన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెడిపల్లి సత్యం మాట్లాడుతుగత ప్రభుత్వం ఎన్నికల్లో లబ్ధి కోసమే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తానని హామీ ఇచ్చి దానిని తుంగలో తొక్కారనీ అన్నారు. ఎన్నికల ముందు మీకు ఇచ్చిన మాట ప్రకారం నేడూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందాని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతీ నియోజకవర్గంలోని పేద వారికి స్వంత ఇంటి కల సాకారం చేయడానికి నియోజక వర్గం లో 3500 ఇల్లు మంజూరు చేయగా బోయిన పల్లి మండలానికి 818 ఇండ్లను మంజూరు చేసినట్లు తెలిపారు.పేదలకు అపన్న హస్తనం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందనీ అన్నారు.ప్రతి లబ్ధిదారులు 400



%ంట్% తగ్గకుండా 600 %ంట్% మించ కుండా నిర్మాణం చేసుకోవాలనీదశల వారీగా నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు అధికారులకు వచ్చి చూసి కొలతలు తీసుకొని నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు మంజూరు చేస్తామని తెలిపారు.త్వరలో భూమి లేని వారికి భూమి ఇచ్చి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేస్తా మని ప్రతి లబ్ధిదారులు వెంటనే ఇల్లు నిర్మాణం చేపట్టాలన్నారు.ప్రతీ పేద వారి కల స్వంత ఇంటి కల ఇందిరమ్మ ప్రభుత్వంలో నెరవేరుతుంద నీవచ్చే దసరా దీపావళి మి స్వంత ఇంట్లో జరుపుకోవాలనీతొందరగా మీరు ఇల్లు నిర్మాణం చేపట్టాలన్నారు.ఇన్ని మంచి పనులు చేస్తున్న ప్రభుత్వం పై కొందరు కావాలని అభాండాలు వేస్తున్నారనీ ఎవరు కూడా నమ్మి మోసపోవద్దు అని అన్నారు. ఇంకో 10 ఏళ్ళు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని ప్రతి ఒక్క పేద కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందుతాయి అన్నారు. అనంతరం కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ లబ్ధిదారులు మూడు నెలల్లో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని నాలుగు విడతల్లో డబ్బులు వారి ఖాతాల్లో పడతాయని అన్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందజేస్తుందని అన్నారు. జిల్లాలో ఎక్కడలేని విధంగా కార్యక్రమం ఏర్పాటు చేసిన ఎంపీడీవో జయశీలను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయశీల, తాసిల్దార్ నారాయణరెడ్డి. ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్. సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్, రాజన్న సిరిసిల్ల జిల్లా బి సి సెల్ అధ్యక్షులు కూస రవీందర్, ఉమ్మడి జిల్లా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ముదిగంటి సురేందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమణారెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు జోగిన పల్లి వెంకట రామారావు, మాజీ జెడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడ్, పంచాయతీ రాజ్ అధికారులు కార్యదర్శులు మాజీ ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

# లాభసాటి వ్యాపార గ్రౌండింగ్ కు పటిష్ట కార్యాచరణ అమలు

(మొదటి పేజి తరువాయి)

లక్షలాది మంది యువతకు స్వయం ఉపాధి కల్పించాలని చిత్తశుద్ధితో రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తుందని అన్నారు. యువ వికాసం పథకం క్రింద వచ్చే సహాయంతో యువత వ్యాపారం చేసి లబ్ది పోందాలని, 8 వేల కోట్ల రూపాయలతో దాదాపు 5 లక్షల మంది యువతకు ఉపాధి మార్గాలు చూపుతామని అన్నారు. ప్రభుత్వం పెట్టే ప్రతి పైసా పెట్టుబడి ఎలా పనిచేస్తుందో కలెక్టర్లు రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, రాష్ట్ర జీడిపి వృద్ధి లో ఈ పథకం భాగస్వామ్యం కావాలని అన్నారు.మనం మంజూరు చేసిన యూనిట్ల గ్రౌండింగ్ చేసిన తర్వాత వాటి పని తీరు పర్యవేక్షించేందుకు జిల్లాలో కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు. మే 29, 30 తేదీలలో జరిగే ఇంచార్జి మంత్రి వర్యుల సమావేశాలలో రాజీవ్ యువ వికాసం పై చర్చించి తుది జాబితా ఆమోదం చేయాలని అన్నారు. జూన్ 2 నాడు రాష్ట్ర అవతరణ దినోత్సవ నాడు యువ వికాసం లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు.బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడ ుతూ రాజీవ్ యువ వికాసం పథకం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, లబ్దిదారుల ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రస్తుతం ఎంపిక చేసే లబ్దిదారులకు పూర్తి అవగాహన కల్పించిన తర్వాత యూనిట్ గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలని అన్నారు. ప్రభుత్వం చేసే ఖర్చు పూర్తి స్థాయిలో సద్విని యోగం కావాలని , ఒకే రకమైన యూనిట్లు గ్రౌండ్ కాకుండా చూడాలని అన్నారు. వాహనాలు, ట్రాలీలు, కిరాణా షాపు వంటి యూనిట్లు తక్కువగా గ్రౌండ్ చేయాలని అన్నారు.ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ 6250 కోట్ల సబ్సిడీ, 1667 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు మొత్తం దాదాపు 8 వేల కోట్ల రూపాయలతో 5 లక్షల మంది యువతకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రభు త్వ అందించే సహాయంతో యువత స్వయం ఉపాధి పోందాలని, రాజీవ్ వివో వికాసం ద్వారా ఆర్థిక ప్రగతి జరగాలని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్లు యూనిట్ వారీగా గ్రౌండింగ్ చేయాలని సీఎస్ సూచించారు.ఒకే రకమైన యూనిట్ల మంజూరు కాకుండా జాగ్రత్తలు వహించాలని, మనం మంజూరు చేసే యూనిట్ క్షేత్రస్థాయిలో విజయవంతం కావాలని అన్నారు. కరీంనగర్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో పాటు అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, మున్సిపల్ కమిషనర్ లక్ష్మీ కిరణ్, లీడ్ బ్యాంకు మేనేజర్ ఆంజనేయులు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పేద ప్రజల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## - చందుర్తి కృతజ్ఞతల కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి

**సూర్య, చందుర్తి**

తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజల అభివృద్దె ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని చందుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింత పంటీ రామస్వామి అన్నారు. వేములవాడ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా నియో కవర్గానికి 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలును మంజూరు చేసిన రేవంత్ రెడ్డి సర్కార్కు కృతజ్ఞతలు తెలిపే ఏర్పాటుచేసిన మండల కాంగ్రెస్ పార్టీ కార్యక్రవ ంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపండు రామస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వేములవాడ నియోజకవర్గ అభివృద్ధికి నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కృషితో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని నియోజకవర్గ అభివృద్ధిలో



భాగంగా విద్యకు వైద్యానికి అనేక నిధులు కేటాయించిందని అన్నారు. పేద ప్రజల బడుగు బలహీన వర్గాల అభివృద్దె లక్ష్యంగా తీసుకొని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నియోజకవర్గానికి 200 కోట్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఒప్పించి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ని తీసుకొచ్చాడని ఆ స్కూలు కూడా చందుర్తి మండలంలో ఏర్పాటుకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృషి చేస్తున్నాడని మెట్ట ప్రాంతమైన చందుర్తిలో స్కూలును ఏర్పాటు చేసినట్లయితే నియోజకవర్గంలోని పేద ప్రజల పిల్లలు ఉన్నత చదువులు చదివి జాతీయస్థాయిలో ఉన్నత స్థాయిలో నిలుస్తారని అన్నారు. . నియోజ కవర్గంలో 200 కోట్ల నిధులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలు ఏర్పాటు చేయడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర మంత్రులకు, మండల కేంద్రంలో టపాసులు పేల్చి సంబరాలు జరుపుతూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గొట్టే ప్రభాకర్, రుద్రంగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం,డైరెక్టర్ మర్రి కృష్ణ,నాయకులు ధారం రామచంద్రం,మ్యాకల గణేష్, వేల్పుల దేవస్వామి, రవీందర్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మండలాల మార్పుతో రేషన్ ..పరేషాన్..

(మొదటి పేజి తరువాయి)

అందడం లేదు.అత్యంత ముఖ్యమైన సేవలైన పోలీసు పౌరసరఫరాలు, వరి ధాన్యం కొనుగోలు, అంగన్వాడి , వైద్య, నీటి పారుదల,మైనింగ్ ఇప్పటికీ పాలకుర్తి కేంద్రంగా కొనసాగుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ యువశక్తి నూతన రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పుల కొరకై నూతన మండలానికి వస్తే ఇక్కడ తమ వివరాలు లేవని అధికారులు తెలపడం, పాలకుర్తి మండలంలో కూడా వివరాలు లేవని అధికారులు చెప్పడం కోసమెరుపు. నూతన రేషన్ కార్డులో పేర్ల తొలగింపు,నూతన రేషన్ కార్డు దరఖాస్తు ప్రక్రియ లు పథకాల సమీప తేదీలు ముగుస్తున్నా తమ సమస్యకు పరిష్కారం లభించడం లేదని, ఇప్పటికైనా అధికారులు తమ సేవలను నూతన ఎండపల్లి మండలంలో కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు

(మొదటి పేజి తరువాయి)

సూచించారు. తడిసిన ధాన్యం సైతం సేకరిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.

**- గత మూడు రబీ సీజన్ లలో ధాన్యం సేకరణ వివరాలు**

2022-23 రబీ సీజన్ 28 మే రోజు వరకు జిల్లాలో 1,64,044 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా 23-24 రబి సీజన్ 28 మే రోజు వరకు 2,49,514 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సంవత్సరం రబీ సీజన్ 28 మే రోజు వరకు 2,49,372 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు.

# చిలుక ప్రవీణ్ పై కేసు పెట్టండి

## - తురక కాశ సిరిసిల్ల జిల్లా కమిటీ అధ్యక్షులు అజీజ్

**సూర్య, రాజన్న సిరిసిల్ల**



మొహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గురించి సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేస్తూ మత విద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్టులు పెట్టిన చిలుక ప్రవీణ్ పై కేసులు పెట్టి జైలు పంపాలని రాజన్న సిరిసిల్ల జిల్లా తురక కాశ సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు బుధవారం సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే కు కలిసి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా తురక కాశ అధ్యక్షులు సయ్యద్ అజీజ్ మాట్లాడుతూ చిలుక ప్రవీణ్ అనే వ్యక్తి యు న్యూస్ అనే యూట్యూబ్ ఛానెల్ ఏర్పాటు ఇస్లాం మతం గురించి ప్రాథమికమైన అవగాహన కూడా లేకుండా, అపార్థాలతో కూడిన హేట్ స్పీచ్ చేస్తు ప్రవక్త గారి గౌరవాన్ని దిగజార్చేలా, ముస్లింల మనోభావాలను అవమానపరిచేలా ఉన్నాయని తెలిపారు. అతడు వ్యాఖ్యలకు సంబంధించి ముస్లింలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని అన్నారు. ఇలాంటి చర్యలు పునరావృతం చేస్తే క్షమించేది లేదని హెచ్చరించారు.ప్రవీణ్ ను వెంటనే అరెస్ట్ చేయాలని జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశామని అన్నారు. ఇక్కడ సయ్యద్ ముకీమ్, షేక్ కరీం, షేక్ అబ్దుల్ రెహమాన్, షేక్ హమీద్, ఇబ్రహీం,హుస్సేన్, సయ్యద్ షాదుల్, రషీద్, తదితరులు పాల్గొన్నారు.

# జానపద గాయని కట్కూరి 'స్నేహ'ను లయన్స్ క్లబ్ ఆఫ్ గోల్డెన్ శాతవాహన ఆధ్వర్యంలో సన్మానం

**సూర్య, ఇల్లంతకుంట**




ఇల్లంతకుంట మండలం వంతడుపుల గ్రామానికి చెందిన మట్టిలో మాణి క్యం కట్కూరి స్నేహ జానపద గాయకురాలును లయన్స్ క్లబ్ ఆఫ్ కరీం నగర్ గోల్డెన్ శాతావాహన ఆధ్వర్యంలో అధ్యక్షులు మానవాడ శంకర్, సభ్యులు కలిసి శాలువ కప్పి ఘనంగా సన్మానం చేశారు.40 జానపద గేయాలు రాసి వాటికి లిరిక్స్ రూపొందించి, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఎంతో ట్రెండింగ్లో ఉంది, సోకులాడి చిట్టెమ్మ, కోయి కోయిల, చెల్లెనా చెడుగుబిల్లా, ఎత్తైన నిలువెత్తు రూపు చూడరా అంబేద్కర్ మీద అనేక పాటలు రాసి చిన్నతనంలోనే రెండు తెలుగు రాష్ట్రాలలో ఎంతో మంది మన్ననలు పొందడం పట్ల శుభాకాంక్షలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్ర మంలో క్లబ్ డైరెక్టర్ లయన్ మాన్వాడ వనజ, లింగని భూమయ్య స్నేహ తల్లిదండ్రులు కట్కూరి మల్లేశం-విజయ తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

గురువారం 29 మే 2025 3


# రైతుల గోసలు ఎమ్మెల్యేకు కనిపించడం లేదా?

- జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు
- ముప్పై వేలకుపై బస్తాలు తూకం వేసి, కొనుగోలు కేంద్రాల్లోనే ఉన్నా మిల్లులకు తరలించడంలో నిర్లక్ష్యం

**సూర్య, ఇల్లంతకుంట**

రైతులు ఆరుగాలం శ్రమించి పంటకోసి కొనుగోలు కేంద్రాల్లో రెండు నెలల క్రితం కుప్పలు పోస్తే ఇప్పటికీ కొనుగోళ్లు చేయకపోవడం వల్ల రైతుల గోసలు పడుతున్న మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు కనిపించడం లేదా అని రాజన్న సిరిసిల్ల జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని కొనుగోలు కేంద్రాల్లో ప్రస్తుతం 30 వేలకు పైగా బస్తాలు తూకం వేసి కొనుగోలు కేంద్రాల్లోనే ఉంచడంతో వర్షానికి తడిసిపోయాయని, మిల్లులకు తరలించడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు.కల్లాల్లో రైతులు వర్షానికి



మొలకెత్తిన ధాన్యాన్ని చూసి కన్నీరు పెడుతున్న కూడా ఎమ్మెల్యే రైతులను పరామర్శించే తీరిక లేదా,హైదరాబాద్ మంత్రి పదవి కోసం లాబీయింగ్ చేసే తీరిక ఉంటుందే తప్ప,రైతులను పరామర్శించే సమయం ఎందుకు లేదన్నారు. రైతుల రెక్కల కష్టం వర్షార్పణం అవుతున్న కూడా ఎమ్మెల్యే అధికారులతో ఎందుకు సమీక్ష నిర్వహించడం లేదని,ఇదేనా మీరు రైతుల పట్ల చూపించే శ్రద్ధ అని దుయ్యబట్టారు. మండలంలోని చాలా గ్రామాల్లో ధాన్యం కుప్పలు ఉన్నాయని,వర్షానికి తడిసి ముద్దవుతున్నాయని ప్రభుత్వం స్పందించి వెంటనే కొనుగోళ్లు చేసి మిల్లులకు తరలించాలని పేర్కొన్నారు. ధాన్యం బస్తాలు తూకం వేసి ఉన్నప్పటికీ లారీలు రావడం లేదని,తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా అధికారులు ఎం చేస్తున్నారని ఇప్పటికైనా అధికారులు మొద్దునిద్రలొంచి తేరుకుని సమీక్షలు చేసి ధాన్యం తూకం వేసి మిల్లులకు తరలించేలా చర్యలు చేపట్టాలని కోరారు.ధాన్యం కొనుగోళ్ళు వేగవంతం చేయకుంటే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు చేపట్టెందుకు వెనకాడబోమని హెచ్చరించారు.ఈ సమావేశంలో నాయకులు కూనబోయిన రఘు,సావనపల్లి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# మారుపాక గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం, మారుపాక గ్రామంలో, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం యొక్క బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో మే 28న రైతులతో, రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం రైతు వేదిక కార్యాలయం వద్ద జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు ఈ 6 అంశాల పైన అవగాహన కల్పించారు. పంటలకు సిఫారసు చేసిన మోతాదులోనే యూరియాను ఉపయోగించడం, పచ్చిరొట్ట ఎరువులు, వర్మి కంపోస్ట్, పశువుల ఎరువు వాడటం, భూసార పరీక్ష ఫలితాలను బట్టి పంటకు ఎరువులను అందించటం, రసాయన ఆధారిత పురుగు మందులను అవసరం మేరకు మాత్రమే ఉపయోగించటం, పంటల్లో సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించడం, పంట వైఫల్యాల సమయంలో పంట బీమా



పొందడానికి, నష్టపరిహారం కోసం పంట కోసం కొనుగోలు చేసిన వివిధ విత్తనాలు, రసాయనిక ఎరువులు, రసాయనిక మందుల కొనుగోలు రసీదులను భద్రపరచడం, సాగునీటి యాజమాన్యం, బిందు, తుంపర సేద్యం, మల్చింగ్ పద్ధతులు, సుస్థిరమైన వ్యవసాయం కోసం పంట మార్పిడి మరియు పంట వైవిధ్యీకరణ, పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలను నాటడం, పి జె టి ఏ యు యూట్యూబ్ ఛానల్, పి జె టి ఏ యు వారి చేను కబుర్లు రేడియో కార్యక్రమాన్ని ఉపయోగించడం ద్వారా వ్యవసాయ సంబంధిత సమాచారాన్ని తెలుసుకోవడం. వర్మీకం పోస్ట్ తయారీ, పుట్టగొడుగుల పెంపకంపై అవగాహన, పంట బీమా పథకాలు, వెదురు మొక్కల, ఆయిల్ పామ్ సాగు అనం తరం రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తలతో మరియు అధికారులతో పంటకు సంబంధించిన విషయాలపై చర్చించి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. రైతులు ఈ కార్యక్రమంలో తెలుసుకున్న అంశాలను పాటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల, సిరిసిల్ల, వ్యవసాయ శాస్త్రవేత్తలు, ఎం.డి రజియా సుల్తానా, పి.మాధవి, ఏఎంసీ ఛైర్మన్ ఆర్. రాజు, ఏఎంసీ డైరెక్టర్ జి.విద్యాసాగర్, వ్యవసాయ డివిజనల్ అధికారి రామారావు, జి.సాయికిరణ్ మండల వ్యవసాయాధికారి, ఉద్యాన శాఖ అధికారి లోకేష్ ,వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం డి.ఇనామిల్, డి. రాజు, వ్యవసాయ కోర్సును అభ్యసిస్తున్న విద్యార్థులు,జి. మణికంఠ, బి.షాలిని రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## అన్ని కార్యాలయాల్లో ముఖ్యమంత్రి ఫోటోలు ఉన్నాయా?

- తోట ఆగయ్య

**సూర్య, సిరిసిల్ల టౌన్**

ఢిల్లీలో ఉన్న రాహుల్ గాంధీ సోనియా గాంధీ క్యాంపు కార్యాలయంలో ప్రధాని మోదీ చిత్ర పటాలు పెట్టిన తర్వాత సిరిసిల్లలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రోటోకాల్ గురించి మాట్లాడాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు హితవు పలికారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్బులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాకు ఉన్న ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ మొదట మీరు పాల్గొనే ప్రతి కార్యక్రమంలో ప్రోటోకాల్ ఉందో లేదో పరిశీలించుకోవాలన్నారు.సిరిసిల్ల జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన కేటీఆర్ ఫోటో పెట్టినా పెట్టకపోయినా ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోతాడని గుర్తు చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల్లో సీఎం ఫోటో పెట్టిన తర్వాత సిరిసిల్లలో పెట్టాలని డిమాండ్ చేశారు. దమ్ము ధైర్యం ఉంటే బిజెపి,ఎంఐఎం క్యాంపు కార్యాలయాల్లో ఫోటో పెట్టాలని డిమాండ్ చేశారు. స్వాతంత్రాన్ని సాధించిన గాంధీజీ తెలంగాణ సాధించిన కెసిఆర్ ఫోటోలు పెట్టడంలో ఎలాంటి తప్పు లేదన్నారు.కలెక్టర్ అధికారిక గృహంలో రేవంత్ రెడ్డి ఫోటో పెట్టారని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీలో నాయకులు లేరు కాబట్టే ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిపోయిన



రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాడని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి కూల్చివేతలు తప్ప నిర్మాణాలు చేతకాదన్నారు. అభివృద్ధి చేసిన కేటీఆర్‌ను మీరు విమర్శించినత మాత్రాన ప్రజల్లో ఆయనకున్న ఆదరాభిమానాలు చెదిరిపోవన్నారు.ప్రజల చిత్కరింపబడిన కేకే మహేందర్‌రెడ్డి ఏ విధంగా అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటారని ఆది శ్రీనివాస్ సమాధానం చెప్పాలని అన్నారు.ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారు కాబట్టే ప్రోటోకాల్ వ్యవహారం తెరమీదకి తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుడూరు ప్రవీణ్, వెంగళ శ్రీనివాస్, దిడ్డిరాజు, రాజిరెడ్డి, గంట్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వీరాలాల్ తండాకు బోర్ మంజూరు

- ప్రారంభించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్

**సూర్య, గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం ముచ్చర్ల వీర లాల్ తండాకు ఎస్‌డిఎఫ్ రూ.2 లక్షలు నిధులు బోర్ కోసం మంజూరు కావడంతో బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్ స్థానిక నాయకులతో కలిసి కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ తండాలో నీటి ఎద్దడి ఉందని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి బోరుకు నిధులు మంజూరు చేశాడని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షుడు ఆంజనేయులు,నాయకులు రాఘవేందర్ రెడ్డి, భూక్యా శ్రీరామ్, మంగ్యా నాయక్, లింబ్యా నాయక్, శంకర్ రాజు గౌడ్, ఎలుక రాజు, తజోద్దీన్, కిషన్, దేవ్ సింగ్, భాగ్య నాయక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేపై అసత్యపు ఆరోపణలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్లో పిర్యాదు

**సూర్య, చందుర్తి**



ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మీద అసత్యపు ఆరో పణలు చేస్తూ తప్పుడు కథనం రాసిన తెలుగు స్క్రైబ్ డిజిటల్ పత్రికపై అలాగే దాన్ని నిర్వహిస్తున్న యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అలాగే అట్టి తప్పుడు న్యూస్‌ను వివిధ సోషల్ మీడియా మాధ్యమాలలో ప్రచారం చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ చందుర్తి మండలశాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి బుధవారం రోజున ఫిర్యాదు చేసారు.

## ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల ధర్నా

**సూర్య, కోనరావుపేట**



ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అకాల వర్షాలు తుడిచిపెట్టేస్తున్నా, అధికార యంత్రాంగం స్పందించకపోవడంతో రైతులు బుధవారం రోడ్డెక్కారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం వెంకట్రావుపేటలోని కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోళ్లలో జాప్యం కారణంగా నిమ్మపల్లి ప్రధాన రహదారి పై రైతులు మందు డబ్బాలతో బైఠాయించి నిరసన తెలిపారు. ఎడతెరిపిలేని వర్షాలకు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం మొలకెత్తా యని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవడంతో నాణ్యత కోల్పోతున్నదని, ప్రభుత్వం స్పందించి కొనుగోలు చేయకపోతే పూర్తిగా నష్టపోతామని వాపోయారు. క్రిమిసంహారక మందు డబ్బాలు పట్టుకొని రోడ్డుపై బైఠాయించి రైతులు దీక్ష చేపట్టారు. తక్షణమే ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సుమారు రెండు గంటల పాటు నిరసన సాగగా, విషయం తెలుసుకున్న ఎస్ఐ రాహుల్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడారు. జిల్లా పౌరసరఫరా అధికారితో సంప్రదించి తక్షణమే కొనుగోలు వేగవంతం చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు.విపత్కర వాతావరణం మధ్య రైతుల కష్టం వృథా కాకుండా చూడాలని రైతులు వేడుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంతెన సంతోష్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్, రైతులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

జగిత్యాల

గురువారం 29 మే 2025 4


## గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం
# కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది
### - జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య, రాయికల్**

గిరిజనుల అభివృద్ధి సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.రాయికల్ మండలం ఒడ్డె లింగాపూర్ గ్రామంలో గిరిజన సంక్షేమ మినీ గురుకులం పాఠశాలలో రూ.40 లక్షల నిధులతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాయికల్ మండలం అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని అన్నారు. రాయికల్ మండలం బోర్నపల్లి జగన్నాథ పూర్ వంతెన ఇక్కడి ప్రజల చిరకాల కోరిక అని, జగన్నాథ్ పూర్ బోర్న పల్లి బ్రిడ్జి నిర్మాణానికి ఢిల్లీలో కేంద్ర మంత్రులు కూడా కలిశానని వారితో మాట్లాడడం జరిగిందన్నారు. ఆర్టికల్ 275 కింద కేంద్రానికి ప్రతిపాదనలు కూడా పంపించామని, త్వరలోనే బ్రిడ్జి నిర్మాణానికి



నిధులు మంజూరు అవుతాయని అన్నారు. ప్రజలకు నిరంతరం సేవ చేయడానికి రాజకీయాలలోకి వచ్చానని,ప్రజలకు అవసరమైన ప్రతి పనికి రాజకీయాలతో సంబంధం లేకుండా అందరినీ కలుపుకుని,పనులు చేస్తున్నానని అన్నారు. రాజకీయాలు ఎన్నికల వరకే అని,అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తుందని, గిరిజనుల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపడానికి రూ.12,600 కోట్లతో 'ఇందిర సౌర గిరి జల వికాసం' పథకం చేపట్టి, గిరిజన రైతులకు సాగునీరందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు.మినీ గురుకులంను హై స్కూల్‌గా అప్ గ్రేడ్ చేయాలని గ్రామ నాయకులు ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందజేయగా,సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అప్ గ్రేడ్‌కు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి,ఎమ్మార్వో గణేష్,మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హను మాన్లు, సీనియర్ నాయకులు కోల శ్రీనివాస్, రవీందర్రావు, అచ్యుతరావు, గన్నెరాజిరెడ్డి, అనుపురం శ్రీనివాస్, పడిగెల రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ రవి,పిఏసిఎస్ వైస్ చైర్మన్ మల్లయ్య, నాయకులు యం ఏ ముకీద్,దుబ్బ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,తిరుపతి గౌడ్, గ్రామ, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలి
### - రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో బిసి సంక్షేమ సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42% రిజర్వేషన్‌లు కల్పిస్తూ జీవో జారీ చేసినాకే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ ల అంశాన్ని కేంద్రంపై నెట్టేసి, దాటవేసే ప్రయత్నంలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ జీవోను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేయని యెడల వెయ్యి మంది



బిసి నేతలతో కలిసి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆమరణ నిరాహారదీక్ష చేయడానికి సిద్ధమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణ సీఎం న్యాయ నిపుణులు, బిసి సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి రిజర్వేషన్ల అమలు ప్రక్రియపై ముందుకెళ్లాలని కోరారు. పార్టీల పరంగా 42% రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటిస్తున్నారని, అలా కాకుండా చట్టపరంగా బిసిలకు వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించని క్రమంలోఈ అంశం పైన చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించి, ఈ అంశాన్ని రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎలుక భగవాన్ యాదవ్, బి.సి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది), బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, బిసి సంక్షేమ సంఘం సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, బిసి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అనుమల్ల సంజయ్ సామ్రాట్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల వంశీ, బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బండపెల్లి నర్సయ్య, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆది సీనన్నకు మంత్రి పదవి రావాలని
## కాళికా దేవి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**సూర్య - కథలాపూర్**



ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి రావాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబటి రాధ కృష్ణ ఆధ్వర్యంలో భూషణ రావు పేట మర్రవ్వ దేవాలయంలో బుధవారం పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్లలో అభివృద్ధికి నోచుకోని నియోజక వర్గంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ఆది శ్రీనివాస్‌కు త్వరలో జరగబోయే మంత్రి వర్గ విస్తరణలో మంత్రి పదవి రావాలని ప్రసిద్ధి గాంచిన మర్రవ్వ ఆలయంలోని కాళికా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో భూషణ రావు పేట గ్రామ శాఖ అధ్యక్షుడు తలారి మోహన్, ఎ ఎం సి డైరెక్టర్ లకవత్ రమేశ్, వర్ధినేని లింగ రావు, బజాజ్ మహేష్, ఆరెటి ప్రేమ్, దాసరి అంజయ్య ఉన్నారు.

## ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపాలి
### - బారాస పట్టణ నాయకులు భూ పెల్లి నగేష్

**సూర్య- కోరుట్ల**



కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ఆపి, మావో యిస్టులతో చర్చలు జరపాలని బారాస పట్టణ నాయకులు భూపెల్లి నగేష్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి శాంతి చర్చలు జరపాలని వరంగల్ బహిరంగ సభలో కేసీఆర్ కోరారు. కానీ కేంద్రం ఆ దిశగా ఆలోచించడం లేదు. వ్యక్తులను నిర్మూలించినా వారి ఆలోచనలను నిర్మూలించలేరు. మరో వైపు ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడా సాయుధ పోరాటాలు విజయవంతమైన చరిత్ర లేదు. మావోయిస్టులు కూడా ఈ విషయంపై ఆలోచించి శాంతి చర్చలకు సిద్ధపడాలని భూపెల్లి నగేష్ కోరారు.

## ఆటో దొంగ అరెస్ట్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల కోర్టు ఆవరణలో ఈ నెల 26న నిర్మల్ జిల్లా దస్తురాబాద్ మండలం బుట్టాపూర్‌కు చెందిన మగ్గిడి కృష్ణకు చెందిన ఆటోను దొంగిలించిన జిలకర ప్రసాద్‌ను బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు టౌన్ సిఐ వేణు గోపాల్ తెలిపారు. నిందితుడు నిజామాబాద్ జిల్లాకు చెందినవాడని అన్నారు. నిందితుని వద్ద ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

## ఫోక్సో చట్టం, సైబర్ నేరాలపై
## ఉపాధ్యాయులకు అవగాహన

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలో భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు బుధవారం డిఎస్పి రఘు చందర్ ఫోక్సో చట్టం గురించి, సైబర్ నేరాల గురించి ఉపాధ్యాయ్యులకు అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులుగా మీరు విద్యార్థులను చెడు అలవాట్లకు, చెడు స్నేహాలకు దూరంగా ఉంచాలని, మత్తు పదార్థాల బారిన పడకుండా విద్యార్థులను సరైన మార్గదర్శనం చేయాలన్నారు. సైబర్ నేరాలు రకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా విద్యాధికారి కె.రాము సైబర్ నేరాలకు సంబంధించిన విషయాలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించాలని రిసోర్స్ పర్సన్ లైన శ్రీనివాస్ రావు, చంద్రశేఖర్, రాజ్ కుమార్, జగదీశ్వర్, కృష్ణ సాయిలకు సూచించారు.

## జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్
## ఆధ్వర్యంలో ఫెర్టిలైజర్ దుకాణాలు తనిఖీ

**సూర్య కొడిమ్యాల**





కొడిమ్యాల మండలంలో బుధవారం జిల్లా వ్యవసాయ అధికారి V.భాస్కర్ ఆధ్వర్యంలో ఫెర్టిలైజర్ తనిఖీలలో భాగంగా తిప్పయ్యపల్లి, కొడిమ్యాల, కోనాపూర్‌లలో రిటైల్ డీలర్ షాప్స్‌ని సందర్శించడం జరిగింది. సీడ్ స్టాక్ అలాగే ఫెర్టిలైజర్ స్టాక్‌ను, రిజిస్టర్‌లు అలాగే సీడ్ గోడౌన్‌లను వెరిఫై చేశారు. వానకాలం సీజన్ స్టార్ట్ అవుతున్నందున డీలర్స్ అందరూ స్టాక్ అప్డేట్ చేయాలని, అలాగే నకిలీ విత్తనాలను అమ్మినట్లు తేలితే సీడ్ యాక్ట్ 1966 ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అందరూ స్టాక్ బోర్డ్, ధరల పట్టికలు తప్పనిసరిగా ప్రదర్శించాలని, రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని తెలపడం అయినది. అలాగే సీడ్, ఫెర్టిలైజర్ తీసుకున్న రైతులు తప్పనిసరిగా బిల్లులు తీసుకుని, సీజన్ పూర్తి అయ్యేవరకు భద్రపరచుకోవాలి అని రైతులకు తెలపడం అయినది. దీనిలో మండల వ్యవసాయ అధికారి P.జ్యోతి పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఎమ్మెల్యే

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండలం కందెనకుంట, చర్లపల్లి, నరసింహులపల్లి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ బుధవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్రావు, నారపాక రమేష్, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

## - అవగాహన పెంచుకోవాలి - కేంద్ర పర్యావరణ డైరెక్టర్, శాస్త్రవేత్త కె. తరుణ్ కుమార్

**సూర్య, సెంటినరీ కాలనీ**

పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్లాస్టిక్ ను వాడద్దని హైదరాబాద్ రీజియన్ కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ డైరెక్టర్, శాస్త్రవేత్త కె.తరుణ్ కుమార్ పిలుపునిచ్చారు. రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో బుధవారం ఆయన పర్యటించారు. సెంటినరీ కాలనీలోని జియం కార్యాలయం నందు మే 22వ తేదీ నుంచి జూన్-05వ తేదీ వరకు నిర్వహిస్తున్న పర్యావరణ వక్షోత్సవాల అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.



అనంతరం జిఎం కార్యాలయంలో అధికారులు, ఉద్యోగులతో పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. పలువురు ఉద్యోగులకు జ్యూట్ బ్యాగ్స్ అందజేశారు. జీఎం కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని, ప్లాస్టిక్ వాడకం తగ్గించుకోవాలని కోరారు. ముఖ్యంగా ఒక సారి వాడి పడవేసే ప్లాస్టిక్ ను అసలే వాడద్దని, ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఓసీపీ-1 ఉపరితల గని రెమిడేషన్ ప్లాన్ లో భాగంగా జూలపల్లి, ముల్కలపల్లి, పన్నూర్, రత్నాపూర్, నాగేపల్లి గ్రామాలలో చేపట్టిన చెక్ డ్యామ్ లు, సీసీ రోడ్లు, సోలార్ లైట్లు, ఇంకుడు గుంతలు, బస్ షెల్టర్లు, ప్లాంటేషన్ పనులను పరిశీలించారు. ఓసీపీ-1 ఉపరితల గని లోని వ్యూ పాయింట్, పండ్ల మొక్కల పెంపకం, విండ్ బ్యారియర్, గ్రీన్ బ్యారియర్, ఎస్ టి పి ప్లాంట్ మొదలగునవి పరిశీలించారు. ఓసిపి -1 రెమిడేషన్ ప్లాన్‌లో భాగంగా చేపట్టిన పనుల వివరాలను రామగుం



డం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఎన్విరాన్మెంట్ విభాగం జనరల్ మేనేజర్ సైదులు, ఎస్వోటు జిఎం ఎం.రామ్మోహన్, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర్ బాబు, ఫైనాన్స్ ఎజియం పోకూరి శ్రీనివాసులు, ప్రాజెక్ట్ ఆఫీసర్ జంగేటి రాజశేఖర్, ఎన్విరాన్మెంట్స్ డీజీఎంలు పి.రాజారెడ్డి, కిషన్, సివిల్ డిజిఎం బి.రాజేంద్ర కుమార్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఫారెస్ట్రీ విభాగాధిపతి బి.కళ్యాణ్, కార్పొరేట్ ఎన్విరాన్మెంట్ విభాగం అధికారులు సిహెచ్. శ్రీనివాస్, రవి కిరణ్‌తో పాటు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణాను అరికట్టాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




మానవ అక్రమ రవాణాను అరికట్టాలని, అక్రమంగా రవాణాను నిర్మూలించడం అందరి బాధ్యత అని పెద్దపెల్లి జిల్లా విద్యాశాఖ అధికారిని మాధవి అన్నారు.ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ, రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి సంస్థ ఆధ్వర్యంలో పెద్దపెల్లి పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హైస్కూల్లో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారీ పాల్గొని మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అత్యంత వేగంగా విస్తరిస్తున్న మానవ అక్రమ రవాణాలో పేద మధ్యతరగతి అమ్మాయిలే అత్యధికంగా ఉంటున్నారని తెలిపారు. ఉద్యోగ, వ్యాపార, సినిమా వంటి తదితర రంగాల్లో ఉద్యోగ అవకాశాలు ఇప్పిస్తామంటూ పట్టణాలకు తీసుకెళ్లి వ్యభిచార గృహాలలో అమ్ముతున్నారని అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజ్వల సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ బలరామకృష్ణ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణాను ఆదిలోనే అడ్డుకట్ట వేసేందుకు అనేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజ్వల సంస్థ ద్వారా ఇప్పటివరకు 30 వేల మంది అమ్మాయిలను, మహిళలను కాపాడడం జరిగిందని తెలిపారు.అనంతరం శిక్షణలో మానవ అక్రమ రవాణా, లైంగిక వ్యాపారం ఎలా జరుగుతుంది, బాధితురాలి పైన ఉండే ప్రభావాలు, సైబర్ అదారిత అక్రమ రవాణా, చట్టాలు BNS, IT PA, POCSO, PCMA, సఖి, భరోసా, చైల్డ్ లైన్, పోలీస్ టోల్ ఫ్రీ నంబర్స్ 1098, 100, 181, 1930, 181ల గురించి వివరించారు. సిజిడివో కవిత, జడ్పీహెచ్ఎస్ ప్రిన్సిపల్ అరుణ, ఉపాధ్యాయులు, ప్రజ్వల సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీలకు సముచిత స్థానం కల్పించింది ఎన్‌టీఆరే

- రాజకీయంగా ప్రోత్సహం అందించిన చరిత్ర ఆయనదే
- పూలే తర్వాత బడుగు వర్గాల కోసం ఆలోచన చేసిండ్లు
- ఎన్‌టీఆర్ జయంతిలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**సూర్య మంథని**



మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టీ రామారావు పార్టీ ఆవిర్భావం తర్వాతనే తెలంగాణాలోని బీసీ వర్గాలకు సముచిత స్థానం లభించిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్‌టీ రామారావు జయంతి సందర్భంగా మంథనిలోని బొక్కలవాగు వంతెనపై ఏర్పాటు చేసిన ఎన్‌టీఆర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ పార్టీ ఆవిర్భావం కంటే ముందు తెలంగాణాలోని అనేక మంది అట్టడుగు, బడుగు వర్గాలు తల ఎత్తుకునే పరిస్థితులు ఉండేవి కావన్నారు. కానీ ఎన్‌టీఆర్ పార్టీ ఆవిర్భావం తర్వాత బీసీలను గౌరవించి ఎస్సీలను ముందుకు తీసుక్నెరని ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా గౌడ, ముదిరాజ్, పద్మశాలి, యాదవ కులస్తులకు రాజకీయంగా ప్రజా ప్రతినిధులగా అవకాశం కల్పిస్తూ ప్రోత్సాహం అందించి తల ఎత్తుకునేలా చేశారని అన్నారు. ఎన్‌టీఆర్‌తోనే ఎక్కువగా చైతన్యం వచ్చిందనే విషయాన్ని ఏనాటికి మర్చిపోమన్నారు. ఆనాడు మహాత్మ జ్యోతిరావుపూలే ఎలాగైతే బడుగు బలహీనవర్గాల కోసం ఆలోచన చేశారో ఆయన తదనంతరం ఎన్‌టీఆర్ కూడా అదే రీతిలో ఆలోచన చేశారని ఆయన కొనియాడారు. మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగుతున్న తాము మహనీయుల విగ్రహాలతో పాటు మంథనిలో ఎన్‌టీఆర్ విగ్రహాన్ని ప్రతిష్టించుకున్నామని అన్నారు.ఎన్‌టీఆర్ అంటేనే ఒక మహెూతన్నమైన నాయకుడని ఆయన ఈసందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంథని బిఆర్ఎస్ నాయకులు మాదాడి శ్రీనివాసరెడ్డి, ఆకుల రాజబాపు, ఆరేపల్లి కుమార్, ఏగోలపు శంకర్ గౌడ్, తగరం శంకర్ లాల్, పెగడ శ్రీనివాస్, మంథని లక్ష్మణ్, మాచిడి సత్య నారాయణ గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న చైర్మన్ వాచ్

**సూర్య పాలకుర్తి**

సెలబ్రిటీలు పారిశ్రామికవేత్తల కదలికలు వ్యవహార శైలి జీవన విధానం అందరినీ ఆకట్టుకుంటుంది అనేదాంట్లో ఎలాంటి సందేహం లేదు. వారు ఏది చేసినా ఒక ప్రత్యేకత ఉంటుంది. అదే కోవలోకి వచ్చారు బసంత నగర్ అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ చైర్మన్ ,ప్రముఖ పారిశ్రామికవేత్త కుమార మంగళం బిర్లా. కుమార మంగళం బిర్లా బుధవారం తన కూతురైన అనన్య బిర్లాను లాలిస్తున్న ఫోటో ఒకటి ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రత్యక్షమైంది. తండ్రి కూతుళ్ళ అనుబంధాన్ని ఆ ఫోటో చూపిస్తుండగా అందరి దృష్టి మాత్రం వారు తన చేతికి పెట్టుకున్న వాచ్ పైన పడింది. వెండి, బంగారం, వజ్రాలతో కూడిన ఆ వాచ్ ఖరీదు ఇప్పుడు అందరి దృష్టినీ ఆకర్షిస్తుంది. 43 లక్షల 59 వేల రూపాయలు దాని ఖరీదు. ఈ ఫోటో ప్రస్తుతం వైరల్‌గా మారింది. తమ చైర్మన్ పెట్టుకున్న వాచ్ విలువ లక్షల్లో ఉండడంతో అందరి నోట చర్చనీయాంశంగా మారింది. తన కూతురు పట్ల తమ చైర్మన్ చూపుతున్న ప్రేమానురాగానికి పొంగిపోతూ వాచ్ విలువ పట్ల ఆశ్చర్య చెకితులవుతున్నారు.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అందరి బాధ్యత

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని బాలల హక్కుల ప్రజావేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్ర బోస్ నేత అన్నారు.బుధవారం పెద్దపల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విద్య నా హక్కు బాల కార్మిక వ్యవస్థను అంతం చేద్దాం అనే నినాదంతో అందరూ ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు పిల్లలను పనిలో పెట్టకూడదని చిన్నతనంలోని సంపాదనకు అలవాటు పడితే దురాలవాట్లకు పాల్పడే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం బాల కార్మిక వ్యవస్థను రూపుమాపేందుకు ప్రత్యేకమైన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. పిల్లలను పనిలో పెట్టుకున్న యజమానులపై సైతం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక బడ్జెట్ ను ప్రవేశపెట్టి ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేయాలని డిమాండ్ చేశారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టండి

**- మునిసిపల్ కమిషనర్‌కు బిజెపి నేతల వినతి**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్‌కు బిజెపి నేతలు బుధవారం వినతి పత్రం అందజేశారు. పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో పరిశుభ్రత, పలువార్డులలో డ్రైనేజీ, రోడ్డు నిర్మాణాల చేపట్టాలని డిమాండ్ చేశారు. పట్టణంలో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నడుస్తున్న హెూటల్, రెస్టారెంట్‌లపై తనిఖీలు నిర్వహించి చర్యలు చేపట్టాలని వినతి పత్రంలో కోరారు. నాయకులు పిట్ట భాస్కర్, జట్టి రాజు, సాయికృష్ణ, భూషనవేని శ్రీనివాస్, నరేష్, శివంగారి సతీష్, రాజేశం, అక్కెపల్లి క్రాంతి కుమార్, ఎండి ఫహీం, మోర మనోహర్, కాసనగొట్టు విజయ్, మంథని కృష్ణ, అభి, రామగిరి అఖిల్, రెవెల్లి సందీప్, వెంకటేష్, సోడా బాబు, చాతరాజు రమేష్, మేరుగు రమేష్, కొమిరిశెట్టి రమేష్, మిట్టపల్లి వెంకటేషం, నూనేటి సంపత్, బండ కరుణాకర్, సుధాకర్, కుక్క అంజి తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయల పాలకమండలిలో గొల్ల కుర్మలకు చోటు కల్పించాలి

**- మంత్రికి వినతి**

**సూర్య - పెద్దపల్లి రూరల్**




యాదగిరిగుట్ట పాలకమండలి, కొమంవెల్లి మల్లన్న పాలకమండలిలో గొల్ల కురుమలకు చోటు కల్పించాలని రాష్ట్ర దేవాదాయ మరియు అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖకు యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అమ్ముల మధుకర్ యాదవ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధుకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగి రాజకీయంగా, ఆర్థికంగా మరియు సామాజికంగా వెనుకబాటుతనానికి గురి అవుతున్న గొల్ల కురుమలకు అనాదిగా అన్యాయం జరుగుతూనే ఉందని, తెలంగాణ తొలి అమరుడు సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తితో తెలంగాణ తోలి,మలిదశ తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున సాగిం దని గుర్తు చేశారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో గొల్ల కురుమలు గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు అనేక ఉద్యమాలకు నేతృత్వం వహించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అన్ని సామాజిక వర్గాలను కలుపుకొని అనేక త్యాగాలు చేసిన గొల్ల కురుమలకు రాజకీయంగా సామాజికంగా,ఆర్థికంగా తీవ్ర వివక్షతకు గురవుతున్నరని తెలిపారు. సామాజిక వర్గాన్ని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సరైన న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్రంలోని గొల్ల కురుమల తరపునప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# కేంద్ర ప్రభుత్వంఎన్టీ ఆర్ కు భారతరత్న ప్రకటించాలి

**-కోరుట్ల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మానుక ప్రవీణ్ కుమార్**

**సూర్య -కోరుట్ల**

కీర్తిశేషులు దివంగత ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు కి భారతరత్న బిరుదుని వెంటనే కేంద్ర ప్రభుత్వం ప్రకటించా లని కోరుట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మానుక ప్రవీణ్ కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఎన్టీఆర్ జయంతి సందర్భంగా కోరుట్ల పట్టణంలోని టిడిపి కార్యాలయంలో పార్టీ కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను ఎగురవే శారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరామారావుఒక వ్యక్తి కాదు ఒక శక్తి అని, కేవలం పార్టీ స్థాపించి 9 నెలల వ్యవధిలోనే అధికారం చేపట్టి చరిత్ర సృష్టించిన మహానుభావుడు అని, ఇటు సినిమా చలన



చరిత్రలో ఎన్నో పాత్రలు పోషించి ముఖ్యంగా కృష్ణుడు, దుర్యోధనుడు ,రాముడు, పాత్రలకు జీవం పోసిన ఎన్టీఆర్ అని అలాగే ప్రపంచంలో చరిత్ర సృష్టించి, రెండు రూపాయలకే కిలో బియ్యం, జనత వస్త్రాలు, పక్కా గృహ నిర్మాణ పథకం, పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ,మండలిక వ్యవస్థ, దళితులకు మహిళలకు రాజకీయంలో రిజర్వేషన్ కల్పించి, తెలుగు గంగ పథకం, ఇలాంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ఎన్నో చేపట్టి అలాగే కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ చైర్మన్గా బాధ్యతలు చేపట్టి ఒక చరిత్ర సృష్టించిన ఎన్టీఆర్ కి కేంద్రం వెంటనే భారతరత్న బిరుదును ప్రకటించాలని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు కటకం మహదేవ్, ఎండి రఫీ దిన్, బాలె మారుతి, ఏనుగందుల శ్రీనివాస్, పొత్తర్ల విజయకుమార్, అంజయ్య, ఎండి ఆసిఫ్, సుల్తాన్, మచ్చ లక్ష్మీపతి, తెద్దు రాజం, రాజ గంగారాం ,రమేష్, తెలుగు మహిళలు కే దివ్య, జ్యోతి ,పద్మ, మాలశ్రీ, శాంత, అంజలి ,విజయ, కళ్యాణి, సోని ,రాణి ,పద్మ ,రాజమణి, చంద్రకళ ,లీల ,రాధా తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు పంపిణీ

**సూర్య మేడిపల్లి**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని స్థానిక పిఎసిఆర్ గార్డెన్ లో బుధవారం రోజు మేడిపల్లి భీమారం రెండు మండలాల లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో కలిసి పంపిణీ చేశారు. మేడిపల్లి మండలానికి 246 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా 154 పత్రాలను పంపిణీ చేశారు. భీమారం మండలానికి 151 మంజూరు కాగా 128 మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జీవాకర్, తహసిల్దార్ లు వసంత, రవి కిరణ్, ఎంపీడీవోలు పద్మావతి, నీరజ, మేడిపల్లి భీమారం రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్లు ఏనుగు రమేష్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి లు, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ గుర్తింపుతో నివారణ సాధ్యం

**- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



క్యాన్సర్ వ్యాధిని తొలి దశలోనే గుర్తిస్తే పూర్తిస్థాయిలో నివారించ దం సాధ్యమవుతుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఓల్డ్ హై స్కూల్ లో ఐఎంఏ జగిత్యాల కిమ్స్ ఆస్పత్రి సికింద్రాబాద్, కిమ్స్ ఫౌండేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్ , హైదరాబాద్ వారు సంయుక్తంగా నిర్వహించిన క్యాన్సర్ ఉచిత పరీక్షల శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ తొలి దశలోనే వ్యాధి లక్షణాలను గుర్తించి పరీక్షలను నిర్వహించుకోవడం ద్వారా నివారణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు.కిమ్స్ సికింద్రాబాద్ వైద్యుల సహకారంతో జగిత్యాల పట్టణ ప్రజల కొరకు ఉచిత నిర్ధారణ శిబిరం నిర్వహించడం దాదాపు రూ.18600 విలువగల వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరంలో చెస్ట్ ఎక్స్రే అల్ట్రా సౌండ్, మామోగ్రామ్ పాప్ సిమియర్, ఇతర క్యాన్సర్ నిర్ధారణ రక్త పరీక్షలను 489 మంది పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు ఉచితంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, ఐఎంఏ అధ్యక్షులు డా. గూడూరి హేమంత్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి డాక్టర్ కోటగిరి సుధీర్ కుమార్ డా.మోహన్ రెడ్డి, డా.వజ్రాల గంగాధర్, డా.మధు,డా.శ్రవణ్, మాజీ అధ్యక్షులు డా.సురేష్,మాజీ కౌన్సిలర్ చుక్క నవీన్, మాజీ జడ్పీటీసీ ఎల్లారెడ్డి,డా బాను, వైద్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు చెక్ పోస్ట్ ఏర్పాటు

**- రాయికల్ ఎస్సై సుదీర్ రావు**

**సూర్య,రాయికల్**



జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఆవులు, పశువుల అక్రమ రవాణాను అరికట్టడానికి జగిత్యాల జిల్లా సరిహద్దు రాయికల్ మండలం లోని బోర్నపల్లి గ్రామంలో పశు వైద్యాధికారుల పర్యవేక్షణలో 24 గంటలు పోలీసుల నిఘా చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని రాయికల్ ఎస్సై సుదీర్ రావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా పశువుల అక్రమ రవాణా చేసినట్లయితే వారిపైన కఠిన చర్యలు. తీసుకోబడునని,అదే విధంగా ఎవరైనా పశువుల అక్రమ రవాణా చేసే సమాచారం ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలి,కానీ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని స్వయంగా అట్టి వాహనాలను ఆపవద్దని సూచించారు. చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే శాఖపరమైన చర్యలు తీసుకోబడతాయని ఆయన తెలిపారు

# ప్రభుత్వ బాలికల వసతి గృహంలో ప్రవేశాలకు ధరఖాస్తుల ఆహ్వానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా మెట్పల్లి లోని కోర్టు ఎదురుగా షెడ్యూల్ కులాల బాలికల వసతిగృహము లో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కే రాజకుమార్ ఆదేశాల మేరకు అర్హులైన బాలికలు అడ్మిషన్ పొందుటకు దరఖాస్తు చేసుకోవాలని వసతిగృహ సంక్షేమ అధికారిని శ్రీలత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడో తరగతి నుంచి పదో తరగతి చదువుతున్న బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు. వసతి గృహంలో నోటు పుస్తకాలు స్టడీ మెటీరియల్స్ బెడ్ షీట్ కార్పెట్స్ నాలుగు జతల డ్రెస్సులు, పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులు ప్రతి విద్యార్థికి నెలకు మూడో తరగతి నుంచి ఏడో తరగతి వరకు 175 8 నుంచి 10 తరగతి విద్యార్థులకు 275 సబ్బులబిల్లు ఉచితంగా అందించబడునన్నారు. వసతి గృహంలో గీజర్, టీవీ, బంకర్ బెడ్స్, పరుపులు, ప్యూరిఫైడ్ వాటర్ సౌకర్యం కలదు. నాణ్యమైన రుచికరమైన భోజనం వసతి కల్పించబడును ఇతర వివరాలకు వసతిగృహంలో నేరుగా సంప్రదించాలని లేదా 9014870770 కు సంప్రదించవలసిందిగా కోరారు.

## దేవస్థానానికి రోడ్డు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎల్ ఎల్ గార్డెన్ నుండి గుట్ట రాజరాజేశ్వర దేవాలయము వరకు గల లింకు రోడ్డు పనులను ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ నేపథ్యంలో శ్రీ సూర్య ధన్వంతరి దేవస్థానం కమిటీ వారు ఎమ్మెల్యేను కలిసి ప్రస్తుతం వేసే రహదారిలో మధ్యలో నుండి శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయముకు వెళ్ల రహదారి కేవలము 200 ఫీట్స్ మాత్రమే ఉంటుందని, భక్తులు రావడానికి చాల ఇబ్బందులు ఎదురు అవుతున్నాయని, ముఖ్యంగా వానకాలం నడవడానికి కూడ రావడం లేదు, కావున ఈ రహదారికి సిమెంటు రోడ్డు శాంక్షన్ చెయ్యగలరని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమములో ఫౌండర్ &చైర్మన్ డాక్టర్ వడ్ల గట్ల రాజన్న, అధ్యక్షులు పాలెపు శంకర్, ఉపాధ్యక్షులు డాక్టర్ గుడిసె వెంకట్రాజం, ప్రధాన కార్యదర్శి వడ్లగట్ల శంకర్, అర్గనైసింగ్ సెక్రటరీ వొద్నాల శ్రీనివాస్, ధర్మకర్త తవుటు రామచంద్రం. గుమ్మళ్ల అంజయ్య పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి చెక్కు అందజేసిన నాయకులు

**సూర్య,రాయికల్**



మండలం లోని బోర్నపల్లి గ్రామానికి చెందిన రాగుల రచన,భక్త సాయిరాం అనే లబ్ధిదారులకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆదేశాను సారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును స్థానిక నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కోడిపెల్లి ఆంజనేయులు,గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పు లక్ష్మణ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాగుల సత్యం,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జమాతే ఇస్లామిక్ హింద్ ఆధ్వర్యంలో నేడు ఉచిత వైద్య శిబిరం

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలంలోని అల్లిపూర్ గ్రామంలో జమాత్ ఇస్లామిక్ హింద్ ఆధ్వర్యంలో ఈ నెల 29న గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తు న్నట్లు జమాత్ ఇస్లామిక్ హింద్ అధ్యక్షులు షంషీర్ ఉల్ హక్ ,సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇట్టి కార్యక్రమం జడ్పీ హెచ్ఎస్ అల్లిపూర్ పాఠశాలలో ఉదయం 8:30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం, బ్లడ్ టెస్ట్ లు నిర్వహించబడు తాయని, ఈ కార్యక్రమంలో వైద్యులు శశికాంత్ రెడ్డి, ఒడ్నాల రజిత, సిహెచ్ రమేష్,ప్రశాంత్ అందుబాటులో ఉండి, మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని, మండల ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్,మాజీ మంత్రి జీవన్ రెడ్డి హాజరవుతారని ఆయన తెలిపారు.

## గంజాయితో పట్టుబడ్డ యువకుడు

**సూర్య ఇబ్రహీంపట్నం**

ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ తన సిబ్బందితో యుక్తంగా పెట్రోలింగ్ చేస్తూ ఇబ్రహీంపట్నం క్రాస్ రోడ్ చేరుకునేసరికి ఒక వ్యక్తి తన చేతిలో ఒక కవర్ పట్టుకొని అనుమానాస్పదంగా కనిపించగా అట్టి వ్యక్తిని క్షుణ్ణంగా తనిఖీ చేయగా అతని చేతిలోని కవర్లో 120 గ్రాముల గంజాయి ఉన్నట్లుగా గుర్తించి అతని వివరాలు అడగగా అతను ఖానాపూర్ కి చెందిన బోదాసు రాము అని,అమ్మడానికి వచ్చానని తెలుపగా,అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనదని ఎస్సై తెలిపారు.

# ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన ప్రజా నాయకుడు ఎన్టీఆర్

**సూర్య,రాయికల్**



తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసినా ప్రజా నాయకుడు విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి నంద మూరి తారక రామారావు అని పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు.బుధవారం రాయికల్ పట్టణ కేంద్రంలోని అంగడి బజార్ లోని తెలుగుదేశం పార్టీ జెండా వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి 102 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు.కథానాయకుడు గానే కాక ప్రజా నాయకుడుగా తెలుగుదేశం పార్టీ స్థాపించి,అతి తక్కువ సమయంలోనే ముఖ్యమంత్రి అయ్యారని పేర్కొన్నారు.ఎన్నో గొప్ప సంక్షేమ పథకాలతో చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు మోర గణేష్, బొల్లారపు రాజేశం,నామని లక్ష్మీనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ పార్టీకి పూర్వ వైభవానికి కంకలు బద్ధులు కావాలి

**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**
**- జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి**



సూర్య కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ జిల్లాలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)కి పూర్వవైభవాన్ని తీసుకువచ్చేందుకు శ్రేణులంతా కంకణ బదులు కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డిలు పిలుపునిచ్చారు.సిపిఐ కరీంనగర్ జిల్లా మహాసభలో భాగంగా రెండో రోజు ప్రతినిధుల సభ జరిగింది. మహాసభకు నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, ఏఐ ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు కిన్నెర మల్లవ్వలు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. సిపిఐ జిల్లా కార్యదపు మర్రి వెంక టస్వామి గత మూడేళ్లలో జిల్లాలో నిర్వహించిన పార్టీ కార్యక్రమాల కార్యదర్శి నివేదికను సభలో ప్రవేశపెట్టారు.ఈ సంధర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన సాంబశివరావు, వెంకటరెడ్డి, మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో మనమైన చరిత్ర సీపీఐ కి ఉందన్నారు. నైజాంను గద్దెదించి ప్రజాస్వామ్యం ఏర్పాటైన తర్వాత తెలంగాణ నుంచి మొట్టమొదటి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి బద్దం ఎలారెడ్డి ఈ జిల్లా వాసి అని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొట్టమొదటి రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి ఈ జిల్లా వాసియేనని పేర్కొన్నారు. తెలంగాణ దశ దిశ నిర్దేశించేలా కరీంనగర్ జిల్లా సిసిఐ క్రియాశీలక పాత్ర పోషించిందని తెలిపారు. కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం అబద్దాల పునాదులపై వరిపాలన కొనసాగిస్తోందన్నారు. సమస్యలను గాలికొదిలేసిందన్నారు. 77 సంవత్సరాల స్వాతంత్రం అనంతరం ఇళ్లు, ఇళ్లస్థలాలు, ఉద్యోగ ఉపాధి, తిండి వంటి ఎన్నో బాధలు, కష్టాలు కడగండ్లే మిగుల్చుతున్నారన్నారు. అభివృద్ధి నినాదాలు చేస్తూ దేశంలో ఆదాయం రెట్టింపు అయ్యిందంటున్న మోడీ అబద్దాల కోరు అన్నారు. ఆదాయం కాదు అప్పులు పాలయ్యిందన్నారు. చేతివృత్తులు చితికిపోతే ప్రత్యామ్నాయమేదీ? అని ప్రశ్నించారు. అనేక సవాళ్ల మధ్య పాలన కొనసాగిస్తున్న పాలకులకు ప్రజలపై చిత్తశుద్ధి కరువయ్యిందన్నారు.



గ్రామీలు బ్రతుకులకు అన్యాయం చేస్తున్నారన్నారు. దేశ సంపదనంతా కార్పోరేట్ సంస్థలకు దారాదత్తం చేస్తున్నారన్నారు. రంగు రంగుల పార్టీలు అధికారంలోకి వచ్చి మాటలకు చేతలకు పొంతన ఉండడం లేదన్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తూ సామాజిక న్యాయం అమలు చేయడం లేదన్నారు. ఆర్ఎస్ఎస్ శక్తుల విజృం భన కొనసాగిస్తూ బిజెపి ప్రమాదకరంగా మారిం దన్నారు. మోడీ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలపై ముప్పేట దాడి చేస్తోందన్నారు. ఎన్నిక లొస్తే అరచేతిలో స్వర్గం చూపిస్తూ ఇష్టారీతిన హామీలిస్తున్నాదన్నారు.పార్టీ నిర్మాణం, సిద్ధాంతం రెండు కళ్లలాంటిదని ఆ దిశగా ముందుకు సాగాలని కార్యకర్తలకు సాంబశివ రావు, వెంకట రెడ్డి పిలుపునిచ్చారు. మహాసభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేన శంకర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి వెంకట స్వామి,జిల్లా కార్యవర్గ సభ్యులు పొనగంటి కేదారి, బోయిని అశోక్, కొయ్యడ సృజన్ కుమార్, అందె స్వామి, బత్తుల బాబు,గూడెం లక్ష్మీతోపాటు జిల్లా వ్యాప్తంగా హాజరైన ప్రతినిధులు పాల్గొన్నారు.

## బాక్సింగ్ ఛాంపియన్ విజేతలకు అభినందనలు

సూర్య కరీంనగర్



మంచిర్యాలలో జరిగిన రాష్ట్రస్థాయి బాక్సింగ్ ఛాంపియన్షిప్లో యూత్ విభాగంలో ఎస్ఎల్ వరప్రసాద్ గోల్డ్ మెడల్ జూనియర్ విభాగంలో సుకుమార్ గోల్డ్ మెడల్, జూనియర్ విభాగంలో జి సాకేత్ సిల్వర్ మెడల్, సబ్ జూనియర్ విభాగంలో జి హరిహర, జి హరిణి శ్రీ, బ్రాంజు మెడల్స్ వచ్చిన బాక్సర్స్ లను జిల్లా యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రీనివాస్ గౌడ్ అభినందించారు. ఇందులో ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అంజయ్య,ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి సత్యనారాయణ, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మడిపల్లి కాళీ చరణ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి కొత్తకొండ సంపత్ కుమార్ గెలుపొందిన బాక్సర్లను అభినందించినారు.

## జిల్లా విద్యాధికారి అనుచిత, అసందర్భ వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

**- టి.పి.టి.ఎఫ్**

సూర్య కరీంనగర్

ఇటీవల ఉపాధ్యాయులు పొందుతున్న శిక్షణా కార్యక్రమాలను సందర్శించిన సందర్భంగా కరీంనగర్ డీఈవో జనార్ధన్ రావు చేసిన అనుచిత, అభ్యంతరకర వ్యాఖ్యలను కరీంనగర్ టిపిటిఎఫ్ ముక్తకంఠంగా ఖండిస్తుంది. ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయినుల మనోభావాలు దెబ్బతినే విధంగా మాట్లాడడం మిక్కిలి శోచనీయం.ఈ సందర్భంగా కలెక్టరు వారిని సరెండర్ చేస్తూ ఎఫ్ఏసి డిఇఓగా డైట్ ప్రిన్సిపల్ ఎస్.మొండయ్యని నియమించడం పట్ల టీపిటిఎఫ్ హర్ష వ్యక్తం చేస్తుంది. ఈ సందర్భంగా ఎఫ్ఏసి డీఈవోగా నియమించబడ్డ మొండయ్యకి శుభాకాంక్షలు తెలుపుతూ విద్యాధికారి, ఉపాధ్యాయులు ఒక సుహృద్భావ వాతావరణంలో పనిచేస్తూ విద్యాభివృద్ధికి దోహదపడేలా ఉండాలని అలాంటి మార్గదర్శకత్వాన్ని ఇవ్వాలని కరీంనగర్ టీపిటీఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జంకె రామచంద్ర రెడ్డి, వేల్పుల బాలయ్యలు, రాష్ట్ర కౌన్సిలర్స్ అర్కాల శ్రీనివాస్,కోట రామస్వామి, రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ జానకి దేవిలు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

## అల్గునూర్ సిఓఈని తరలించవద్దు

**- విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం ఆటలు ఆడవద్దు**
**- ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ**

సూర్య కరీంనగర్ టౌన్




భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిఓఈని తరలించవద్దని, 12 గురుకులాలను ఎత్తివేయడాన్ని నిరసిస్తూ కలెక్టరేట్ గేటు ముందు నిరసన తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాంపెల్లి అరవింద్,గజ్జల శ్రీకాంత్ మాట్లాడుతూ అలుగునూర్లోని సిఓఈని తరలించడాన్ని, బైపిసి కోర్సుని ఎత్తివేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అని వారు తెలియచేశారు. తెలంగాణ రాష్ట్రంలో గురుకులాల విద్యార్థుల చదువులకు తీవ్ర నష్టం ఏర్పడుతుందని, గురుకులాల సమస్యల పట్టించుకునే వారే కరువయ్యారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలుగునూర్ లోని సిఓఈని తరలించడం విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వారు అన్నారు. ప్రతి సంవత్సరం మంచి ఫలితాలతో విద్యారంగంలో కరీంనగర్ కి మంచి పేరు తీసుకొస్తున్న విద్యార్థులు నేడు చదువులకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని వ్యక్తం చేశారు. మంచి నాణ్యత కలిగిన విద్య పొందుతున్న విద్యార్థులకు పూర్తిగా వ్యతిరేకంగా ప్రభుత్వం విద్యా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ గురుకులాల విద్యార్థులను చదువుల్లో వెనక్కి నెట్టే ప్రయత్నం స్పష్టంగా కనబడుతుంది. కరీంనగర్లో చదువుతున్న అబ్బాయిలను షిఫ్టింగ్కు గౌలిదొడ్డికి పంపిస్తున్నట్టు దాఖలాలు విడుదల చేశారు కానీ దానిలో కూడా పూర్తిగా అవకతవకలు ఉన్నాయి. కేవలం 90% మార్కులు సాధించిన విద్యార్థులు మాత్రమే సిఓఈలో పంపిస్తున్నారు మిగతా విద్యార్థులను కామన్ గురుకులాలకు సర్ది చెప్పే ప్రయత్నం కనిపిస్తుంది. అదేవిధంగా గురుకులాల సెక్రటరీ అలుగు వర్షిని గారినీ కలిసి సమస్యను విన్నవించుకుందాం అంటే కనీసం అపాయింట్మెంట్ కూడా ఇవ్వడం లేదు, పేద మధ్యతరగతి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థిలోకం ఖచ్చితంగా బుద్ధి చెబుతుంది. దాంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా 12 గురుకులాలను ఎత్తివేయడాన్ని కరీంనగర్ జిల్లా కమిటీ పూర్తిగా వ్యతిరేకిస్తోంది. దానిలో భాగంగానే చొప్పదండి గురుకుల కూడా జాబితాలో ఉంది ఇట్లాంటి నిర్ణయాలతో విద్యార్థుల భవిష్యత్తును చిక్కుల్లో పెట్టకూడదని వారు తెలియజేశారు. సిఓఈ విద్యార్థుల సమస్యలు పరిష్కరించి, బైపిసి కోర్స్ని ఇక్కడనే కొనసాగించాలని డిమాండ్ చేశారు లేనియెడల మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు గురుకుల కార్యదర్శి అలుగు వర్షిని ఇంటిని ముట్టడిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వినయ్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్, జిల్లా కమిటీ సభ్యులు రాకేష్, సన్నీ, నాయకులు వరుణ్, మనోజ్, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరిప్రసాద్‌కు సన్మానం

సూర్య, హుజురాబాద్



హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలోని వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు కొమురవెల్లి హరిప్రసాద్ ను బుధవారం హుజురాబాద్ ఆర్యవైశ్య సంఘం నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైశ్యులు వ్యాపారంతో పాటు ఇతర రంగాల్లో కూడా రాణిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు హరిశంకర్, గర్రెపల్లి శ్రీనివాస్, శ్రీనివాస్, శశిధర్, శివ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు

సూర్య, హుజురాబాద్



హుజురాబాద్ పట్టణంతో పాటు సర్కిల్ పరిధిలోని పలు మద్యం దుకాణాలపై బుధవారం ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ ఎస్ఐ వినోద్ కుమార్ అన్నారు. ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ మండలంలోని 9 మద్యం దుకాణాలను తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీలలో నాగేంద్ర వైన్స్‌లో రికార్డులు సరిగా లేనందున కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం హుజురాబాద్ మండలంలో బోర్నపల్లి గ్రామంలో కేశినేని శ్రీనివాస్, కనుకులగిద్ద గ్రామంలో అనూరి ఇజ్జగిరిలు అక్రమంగా మద్యం అమ్ముతుండగా పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. మండలంలో అక్రమంగా ఎవరైన మద్యం అమ్మకాలు చేసిన వారి పైన కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## ఘనంగా బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ మహోత్సవం

సూర్య, గంగాధర



గంగాధర మండలం తాడిజెర్రి గ్రామంలో బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ మహోత్సవం ఆలయ కమిటి ఘనంగా నిర్వహించారు. దేవాలయం ముందు పట్నం వేసి ప్రత్యేక పూజలు చేశారు. చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్, హాజరు కాగా, ఆలయ కమిటీ సభ్యులు శాలు వాతో సత్కరించి ఆహ్వానించారు.భక్తులు ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బిఎస్ఆర్ మండల అధ్య క్షులు మేచినేని నవీన్ రావు, మాజీ జడ్పీటీసీ ఆకుల శ్రీలత–మధుసూదన్, మాజీ సర్పంచ్ రామిడి సురేందర్ రెడ్డి, కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భీమ్ ఆర్మీ నియోజకవర్గ నూతన కమిటీ నియమకం

సూర్య - మానకొండూర్



మానకొండూర్ నియోజకవర్గం కేంద్రంలో లో భీమ్ ఆర్మీ నూతన కమిటీల నియామకం బుధవారం జరిగింది.భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు ఉప్పులేటి నరేష్ ఏకగ్రీవంగా కమిటీలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి ఎలగందుల అనిల్ ముఖ్య అతిథిగా పాల్గొనగ మానకొండూర్ నియోజకవర్గ అధ్యక్షులుగా నెలవేణి ఉదయ్,మండల అధ్యక్షులుగా నెలవేణి ప్రశాంత్, ఉపాధ్యక్షులు ఎల్కపల్లి అనిల్ కుమార్, గొర్రె సాయి కిరణ్, ప్రధాన కార్యదర్శి ఇల్లందుల రాజు, కార్యదర్శి కాల్వల వంశీ, కోశాధికారి సుంకు అరవింద్, కార్యవర్గ సభ్యులు మోదుపల్లి శివకుమార్, సాంకేనాపెలి నవీన్ కుమార్, అధికార ప్రతినిధిగా నేలవేణి సతీష్, ప్రచారా కార్యదర్శి తలపెల్లి రాజకుమార్‌ను నియమించారు.

# ఔరా...!! అనిపించిన చిన్నారుల ఆలోచన

## - పాకెట్ మనీతో.... క్రీడాకారులకు అల్పాహారం

**సూర్య, హుజురాబాద్**



వారి వయస్సు చిన్నదే కానీ.... ఆలోచన... మనసు... పెద్దది.. ప్రతిరోజు ఉచిత క్రీడా శిక్షణ శిబిరంలో ఎవరో ఒకరు దాతలు ముందుకు వచ్చి తమకు అల్పాహారాన్ని ఇస్తుంటే తాము ఎందుకు ఆ పని చేయకూడదు అనుకుని ఆ పిల్లలు... అదే తడవుగా తమ పాకెట్ మనీ నుండి డబ్బులు సేకరించి తాము కూడా పిల్లలకు అల్పాహారం పంచిపెట్టి చిట్టి చేతులు పెద్ద మనసును చూపారు. వివరాల్లోకి వెళ్తే... హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలోఈ నెల ఒకటి నుండి నెల రోజులపాటు మున్సిపల్ ఆధ్వర్యంలో క్రీడా స్ఫూర్తిని పెంచేందుకుగాను బాల, బాలికలకు వేసవి ఉచిత క్రీడా శిక్షణ శిబిరం నడుస్తుంది. పిల్లలు క్రీడ అభివృద్ధి కోసం మున్సిపల్ చేపట్టిన మంచి పనికి పలువురు పట్టణంలోని దాతలు ప్రతిరోజు పిల్లలకు అరటి పండ్లు, కోడిగుడ్లు అల్పాహారంగా అందిస్తున్నారు. ప్రతిరోజు క్రీడా శిబిరం లో బ్లాక్ బెల్ట్ కరాటే మాస్టర్ భూసారపు బాపురావు వద్ద కరాటే నేర్చుకునే చిన్నారులు మాత్రం ప్రతిరోజు ఇతరులు ఇస్తే తాము అల్పాహారం తీసుకుంటున్నాము తాము కూడా అల్పాహారం మిగతా పిల్లలకు ఇస్తే ఎలా ఉంటుందని ఆలోచన చేసి కరాటే మాస్టర్ బాబూరావు సూచనల మేరకు తమ పాకెట్ మనీ నుండి ఒక్కొక్కరు 100 రూపాయలు సేకరించి సుమారు 150 మందికి బుధవారం కోడిగుడ్లు,



అరటిపండ్లు అల్పాహారంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమురవెల్లి హరిప్రసాద్, రిటైర్డ్ హెచ్ఎం వేల్పుల రత్నం, మారుతా రవీందర్, డిష్ రమేష్, రామ్ రాజేశ్వర్, ప్రభాకర్, ప్రతాపరాజు, వినయ్, రమేష్, అనిల్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు. కాగా పిల్లల ఆలోచనలను అందరూ ప్రశంసించారు.

**- పాకెట్ మనీ నుండి ఇచ్చాను... రితీష**


మిగతా పిల్లలకు అల్పాహారం ఇవ్వడానికి నా పాకెట్ మనీ నుండి వంద రూపాయలు ఇచ్చానని కరాటే విద్యార్థిని రితీష అంది.

## మలాబార్ గోల్డ్ సంస్థ ఆధ్వర్యంలో ప్రతి రోజు అనాథ పిల్లలకు అన్నదానం

# ప్రారంభించిన మాజీ మేయర్ సునీల్ రావు

**సూర్య, కరీంనగర్**

ఆనాథ పిల్లల ఆకలి తీర్చేందుకు ముందుకు వచ్చిన మలాబార్ గోల్డ్ సంస్థ యాజమాన్యానికి మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కరీంనగర్ లో బుధవారం రోజు మలాబార్ గోల్డ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రతి రోజు అనాథ పిల్లలకు అన్నదానం చేసే కార్యక్రమ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సంస్థ యజమానులతో కలిసి అన్నం డోనేషన్ చేసే కార్యక్రమాన్ని తమ చేతుల మీదుగా ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... చాలా మంది సీఎస్ఆర్ కింద ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ మలాబార్ గోల్డ్ సంస్థ ఆనాథ పిల్లల ఆకలి తీర్చేందుకు తీసుకున్న ఈ కార్యక్రమం చాలా ఉదారమైనదని అన్నారు. ప్రతి రోజు 70 వేల మంది అనాథలకు అన్నం డోనేట్ చేసేందుకు తీసుకున్న నిర్ణయం




చాలా గొప్పదని కొనియాడారు. ఇంత మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టి మలాబార్ గోల్డ్ వారికి పేద ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుత సమాజంలో ఆకలితో అలమటించే ప్రజలు ఇంకా పలు ప్రాంతాల్లో కనిపిస్తారని అన్నారు. చాలా మంది పిల్లలు సరైన ఆలన పాలనా లేకుండ దయనీయ స్థితిలో కూడ కనిపిస్తారని గుర్తు చేశారు. అలాంటి వారి కోసం ప్రతి రోజు 70 వేల భోజనాలు అందించాలనే తీసుక్నున్న ఈ కార్యక్కమం చాలా గొప్పదని కొనియాడారు. సంస్థ కు వచ్చే మొత్తం ఆదాయం లో 5 శాతం ఆనాథ పిల్లల ఆలన కోసం కేటాయించడం చాలా అభినందనీయం అన్నారు. చాలా నగరాల్లో చూసే వారు లేక అనాథ వృద్దులు, పిల్లలు చాలా మంది కనిపిస్తారని. అలాంటి వారి కోసం గత మా ఆయాంలో నగరపాలక సంస్థ ద్వారా షెల్టర్ కట్టించి వారికి వారి ఆలన పాలనా చూస్తున్నట్లు కూడ తెలిపారు. నగరాల్లో ఎలాంటి ఆశ్రయం లేకుండ ఉంటారో అలాంటి వారికి కోసం షెల్టర్ హొమ్ము కార్యక్రమానికి భవిష్యత్తులో ఆలోచన చేయాలని మలాబార్ గోల్డ్ సంస్థ కు సూచించారు. షెల్టర్ హొమ్ము నిర్మాణం కు సంస్థ యాజమాన్యం తగిన నిర్ణయం తీసోవాలని కోరారు. ఇంత గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టి పేద ఆనాథలను ఆదుకుంటున్న సంస్థ యాజమాన్యం కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మలాబార్ గోల్డ్ సంస్థ యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.

# పశువుల అక్రమ రవాణా నియంత్రించేందుకు అంతర్ జిల్లా చెక్ పోస్ట్ లు.

## - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య, జగిత్యాల:**

పశువుల అక్రమ రవాణాను నిరోధించడానికి జిల్లాలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి నిరంతరగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ చెక్‌పోస్టుల లో ఇరవై నాలుగు గంటలూ నిరంతర నిఘాలో ఉంటాయనీ, పోలీసు శాఖ, పశుసంవర్ధక శాఖ సిబ్బంది షిఫ్టుల వారీగా సమన్వయంతో పనిచేస్తారని ఎస్పీ వివరించారు. పశువుల రవాణా అనేది నియమ నిబంధనల ప్రకారమే జరగాలని, అనుమతి పత్రాలు లేకుండా ఆవులు, దూడలను రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పశువులను రవాణా చేసే ప్రతి వాహనంతో చెల్లుబాటు అయ్యే పత్రాలు తప్పనిసరిగా ఉండాలనీ, ఎవ్వరు తమ ఆధారాలు లేకుండా రవాణాలో పాల్గొనరాదని సూచించారు. ఏ వ్యక్తి లేదా సంస్థ స్వయంగా వాహనాలను ఆపకూడదనీ, ఈ విషయంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి



చేశారు. ఎవరైనా అనుమానాస్పద రవాణా గమనించిన పక్షంలో వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలనీ సూచించారు. అదేవిధంగా సోషల్ మీడియాలో ద్వేషపూరిత, రెచ్చగొట్టే అసభ్యకరమైన పోస్టులు పెడితే, వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి మీడియా మానిటరింగ్ సెల్‌ను ఏర్పాటు చేసినట్టు ఎస్పీ పేర్కొన్నారు.



# తప్పిపోయిన బాలికను తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద బుధవారం సాయంత్రం తప్పిపోయిన 5 సంవత్సరాల బాలికను గమనించిన స్థానికులు అక్కడే విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ రవికాంత్ కు సమాచారం అందించగా వెంటనే తన సిబ్బందితో పాప తల్లిదండ్రుల గురించి ఆరా తీయగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం అడ్మిట్ అయ్యారని తెలుసుకొని తల్లిదండ్రుల వద్దకు పాపను చేర్చారు. పిల్లలతో బయట ప్రాంతాలకు వచ్చినప్పుడు తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని పిల్లల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. తమ పాపను అప్పగించినందుకు ఎస్సై, సిబ్బందికి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా విద్యాధికారిగా మొండయ్య బాధ్యతల స్వీకరణ

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ జిల్లా విద్యాధికారి (FAC) గా డైట్ ప్రిన్సిపాల్ మొండయ్య బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల నిర్వహించిన ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో ఉపాధ్యాయులపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావును ప్రభుత్వానికి సరెండర్ చేస్తూ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో కరీంనగర్ జిల్లా విద్యాధికారిగా డైట్ కళాశాల ప్రిన్సిపాల్ మొండయ్యకు అదనపు బాధ్యతలు అప్పగించారు.

# పశువుల అక్రమ రవాణా నివారణకు అప్రమత్తంగా ఉండాలి

## - కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం

## - ఆర్నకొండ చెక్ పోస్ట్ తనిఖీ

**సూర్య, కరీంనగర్**

కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం బుధవారం నాడు చొప్పదండి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్నకొండ గ్రామ శివారులో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ చెక్ పోస్ట్ ను అక్రమ పశువుల రవాణా నివారణకు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ చెక్ పోస్ట్ వద్ద విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ప్రతి గూడ్స్ వెహికల్ ను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. అక్రమంగా పశువుల రవాణా జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని సూచించారు. విధులను నిర్వర్తించేటప్పుడు వ్యక్తిగత భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్, చొప్పదండి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్ కుమార్, చొప్పదండి ఎస్సై మామిడాల సురేందర్, ప్రొబేషనరీ ఎస్సై మనీషా తో పాటు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# ఆర్జీ-2 ఏరియా లో పర్యటించిన కేంద్ర పర్యావరణ డైరెక్టర్ తరుణ్ కుమార్

**సూర్య, సెంటినరీ కాలనీ**

పర్యావరణాన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని, ప్లాస్టిక్ ను వాడద్దని కేంద్ర పర్యావరణ అండ్ అటవీ శాఖ డైరెక్టర్, శాస్త్రవేత్త హైదరాబాద్ రీజియన్ కత్తుల తరుణ్ కుమార్ అన్నారు. రామగుండం-2 ఏరియాలో పర్యటించారు. ముందుగా వకీల్ పల్లి గని ఏజెంట్ కార్యాలయము నందు మే 22 నుంచి జూన్ 5 వరకు నిర్వహిస్తున్న పర్యావరణ పరిరక్షణ క్యాంపెయిన్ లో భాగంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. వకీల్ పల్లి ఏజెంట్ కార్యాలయం నుంచి అధికారులు, ఉద్యోగులతో పర్యావరణ పరిరక్షణ ర్యాలీ నిర్వహించి ఉద్యోగులచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పలువురు ఉద్యోగులకు జ్యూట్ బ్యాగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్



కాలుష్యాన్ని అంతం చేయడం అనే నినాదంతో పర్యావరణాన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని, ప్లాస్టిక్ వాడకం తగ్గించుకోవాలని, ముఖ్యంగా ఒకసారి వాడి పడవేసే ప్లాస్టిక్ ను అసలే వాడద్దని, ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని అన్నారు. అనంతరం వకీల్ పల్లి భూగర్భ గని రెమిడేషన్ ప్లాన్ లో భాగంగా పెంచికలపేట్, సమ్మక్క గద్దెలు, న్యూ పెద్దంపేట్, న్యూ మారేడుపాక, కోల్ కారిడార్ రోడ్డు అల్లూరి చెరువు, చందనాపూర్ తదితర గ్రామాల్లో చేపట్టిన సీసీ రోడ్లు, సోలార్ లైట్లు, దోబీ ఘాట్, అల్లూరు చెరువు కట్ట, బస్ షెల్టర్లు, ఇంకుడు గుంతలు, చేతి పంపులు పరిశీలించారు. ఆర్జీ-2 ఏరియా వకీల్ పల్లి రెమిడేషన్ ప్లాన్ లో భాగంగా చేపట్టిన పనుల వివరాలను రామగుండం-2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఎన్విరాన్మెంట్ విభాగం జనరల్ మేనేజర్ సైదులు, ఏజెంట్ వకీల్ పల్లి ఏ.నెహ్రూ, కార్పొరేట్ ఎన్విరాన్మెంట్ విభాగం అధికారులు సిహెచ్. శ్రీనివాస్, రవి కిరణ్, వకీల్ పల్లి గని మేనేజర్ రవి కిరణ్, ఏరియా పర్యావరణ అధికారి సురేష్ బాబు, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మొహమ్మద్, సివిల్ డివైఎస్ఇ వినయ్ సాగర్, ఓసీపీ-3 ప్రాజెక్టు పర్యావరణ అధికారి వేణు కుమార్, ఫారెస్ట్ అధికారి నవీన్ కుమార్, డివైపిఎం శ్యాంప్రసాద్ తో పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# బీసీలకు జనాభా ప్రాతిపాదికన అన్ని రంగాల్లో వాటా కల్పించాలి

**- బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సంజయ్ కుమార్**

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

బీసీలకు విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయాలతో పాటు అన్ని రంగాల్లో జనాభా ప్రాతిపదికన వాటా ను కల్పించాలని బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. బీసీల హక్కుల సాధన కోసమే బీసీ ఆజాద్ ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన బిసి మేలు కొలుపు యాత్ర బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండలానికి చేరుకుంది. ముందుగా సంజయ్ కుమార్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దాసరి ఉష ఘన స్వాగతం పలికింది. అనంతరం మార్కండేయ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చాక



బీసీలకు స్వాతంత్రం పోయిందని కాబట్టి విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ సామాజిక రంగాలలో మేమెంతో మాకంత వాటాను సాధించినప్పుడే నిజమైన విముక్తిని సాధించినట్టు ఉంటుంద న్నారు. బీసీల అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామని, బీసీ ఉద్యమాన్ని ప్రతి పల్లెలో బలోపేతం చేసి ప్రతి పల్లెలో బీసీ జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో సుదీర్ఘకాలం పాటు బీసీ మేల్కొల్పు రథయాత్రను తెలంగాణ జాతిపిత, తెలంగాణ సామాజిక ఉద్యమాల పితామహుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో వారి స్వగ్రామంలో ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ యాత్ర అలంపూర్ లో ముగుస్తుందని తెలిపారు. రాష్ట్రంలో 42 శాతం బీసీల వర్గీకరణ పొందిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కూడా కుల ఘణనా చేపట్టి బీసీల రిజర్వేషన్ శాతం పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది ఫెడరేషన్ నాయకులు బండ నిఖిల్, వడ్డేపల్లి మనోహార్, గుమ్మాల శ్రీనివాస్, జక్కని శ్రీకాంత్ స్థానిక కుల సంఘాల నాయకులు స్వామి వివేక్ పటేల్, కోరే కిరణ్, బండారి కొమురయ్య, మేర్గవేన సంపత్, కుమ్మరికుంట రవి కుమార్, శారద, కూకట్ల నవీన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిద్దాం

**-ఏర్పాట్లను పరిశీలించిన జీఎం కొలిపాక నాగేశ్వరరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి లో జూన్-02వ తేదీన నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిద్దామని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. జూన్ 2 తేదీన నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల కోసం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో చేయవలసిన ఏర్పాట్లను బుధవారం జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసే వివిధ రకాల స్టాల్స్, సభ ప్రాంగణం, అమర వీరుల స్థూపం వద్ద ఏర్పాట్లను ఏ విధంగా చేయాలో అలాగే వేడుకలకు హాజరయ్యే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచిస్తూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు, కాలనీవాసులు, పరిసర ప్రాంతాల వారు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. వారితో పాటు ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర్ బాబు, సివిల్ డీజీఎం రాజేంద్ర కుమార్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఎలక్ట్రికల్ డివైఎస్ఇ సంజీవ్ కుమార్, అధికారులు సునీల్ ప్రసాద్, రాజేశం తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి లో మారు పేర్లు విజిలెన్స్ కేసులన్నింటినీ వెంటనే పరిష్కరించాలి

**-జిఎల్ బికెఎస్(ఐఎఫ్టీయూ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ.కృష్ణ**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో మారు పేర్లు విజిలెన్స్ కేసులన్నింటినీ వెంటనే పరిష్కరించాలని జిఎల్ బికెఎస్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ.కృష్ణ డిమాండ్ చేశారు. ఆర్జీ-3 జిఎం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి జనరల్ మేనేజర్ కి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా విజిలెన్స్ వద్ద పెండింగ్ లో ఉన్న మారు పేర్లు ఇతర విచారణ నిమిత్తం ఉన్న అన్ని కేసులను యాజమాన్యం పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని, దీంతో విసుగు చెందిన బాధితులంతా రోడ్డు ఎక్కి సింగరేణి యాజమాన్యం తమ సమస్యలను పరిష్కరించాలని గొంతు ఎత్తి అరిచిన కనుకరించక పోవడం, వారి యెడల తీవ్రమైన వ్యతిరేకతతో ఉండ దం వారి సమస్య పరిష్కరించకుండా అనేక చిక్కులు కల్పిస్తున్న సింగరేణి యాజమాన్యం వన్ టైం సెటిల్మెంట్ కింద చట్టబద్ధంగా ఉన్న జెన్యూన్ కేసుల్ని తక్షణమే పరిష్కరించాలని, లేనట్లయితే రాష్ట్రవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు బాధితులకు అండగా నిలుస్తాయని సింగరేణి యాజమాన్యం అందుకు బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. సింగరేణి యాజమా న్యం యొక్క నిరంకుశ చర్యల్ని కార్మికులు కార్మిక సంఘాలు తీవ్రంగా ఖండించాలని విజిలెన్స్ పెండింగ్ కేసుల్లో బాధితులు గా ఉన్న డిపెండెంట్ పిల్లలందరికీ సంఘీభావం ప్రకటించి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎస్ సిసిడబ్ల్యుయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈ.నరేష్, బి.అశోక్, నాయకులు ఐ.రాజేశం, తోట్ల రాయమల్లు తో పాటు జె.సతీష్, ఏ.రాజశేఖర్, శ్రావణ్, జి.సుధాకర్, ఎం.వెంకన్న, తిరుమల శ్రీనివాస్ ,రామెల్ల సందీప్, సంతోష్, హరీష్, కుమార్, పాల్గొన్నారు.




# జేఎన్టీయూ కళాశాలలో పర్యటించిన టిసిఎస్ కంపెనీ బృందం

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో దేశంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన టిసిఎస్ కంపెనీతో మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం చేసుకున్న ఒప్పందం మేరకు బుధవారం టిసిఎస్ ప్రతినిధుల బృందం కళాశాలలో పర్యటించింది. మంథని ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ ఆధారిత కోర్సుల్లో చదువుతున్న వంద మంది విద్యార్థులను టిసిఎస్ కంపెనీ ఎంపిక చేసుకొని వీరికి 20 వారాల పాటు ఉచితంగా శిక్షణ ఇచ్చి ప్లేస్మెంట్ కల్పించడమే లక్ష్యంగా ఎంవోయు చేసుకున్నారు. ఇందులో భాగంగా న్యూఢిల్లీ లోని అయాన్ డిజిటల్ సెంటర్ కు చెందిన రాఘవ్, హైదరాబాద్ కు చెందిన నరేందర్ బుధవారం కళాశాలలో ఉన్న సౌకర్యాలను ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్ తో కలిసి పరిశీలించారు. ముఖ్యంగా వంద మంది విద్యార్థులకు కనీస సౌకర్యాలు, కావాల్సిన కంప్యూటర్ లు అందుబాటు, టిసిఎస్ శిక్షణకు కావాల్సిన కాని ఫిగరేషన్ లను స్వయంగా పరిశీలించారు. అలాగే అబ్బాయిలు, అమ్మాయిలకు ప్రత్యేకంగా వాష్రూంలు, ఫైర్ పరికరాలు, అలారమ్ లాంటివి తిలకించారు. జూన్ మొదటి వారంలో మూడో, ఫైనలియర్ విద్యార్థులకు పరీక్ష నిర్వహించి వంద మంది విద్యార్థులను ఎంపిక చేసుకుంటామని, వారికి జూలై మూడవ వారంలో శిక్షణను ప్రారంభిస్తామని టిసిఎస్ ప్రతినిధులు చెప్పారని ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్ తెలిపారు. మొదటి సంవత్సరం దిగ్విజయంగా పూర్తి చేసుకున్న తర్వాత కళాశాలలోని మిగతా బ్రాంచ్ ల విద్యార్థులకు అవకాశం కల్పిస్తామని టిసిఎస్ ప్రతినిధులు హామీ ఇచ్చినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. వీరి వెంట కంప్యూటర్ సైన్స్ ఫ్యాకల్టీ సభ్యులు ఉన్నారు.

# సింగరేణి తవ్విన కాలువ,నాలా తో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రమాదం

**-రక్షణ చర్యలు తక్షణమే చేపట్టాలి**

**-మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాల ప్రాంతంలో సింగరేణి తవ్విన కాలువ,నాలా తో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రమాదం పొంచి ఉందని తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అన్నారు. ఈ మేరకు బుధవారం ఆర్జీ-3,అడ్రియాల జీఎం కొలిపాక నాగేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. రామగిరి మండలం రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాల ఎంఈఓ (ఎం.ఆర్.సి) కార్యాలయం మధ్య ఉన్న చిన్న వాగు ఉండగా, దీనిని ఇటీవల సింగరేణి అధికారులు జెసిబి వాహనం ద్వారా పెద్ద కాలువ/నాళ గా తవ్వించారు. ఆర్జీ-3 డివిజన్ లద్నాపూర్ భూనిర్వాసితుల కోసం పాత,కొత్త ఆర్అండ్ఆర్ సైట్ లో సుమారు 1250 ప్లాట్లతో పాటు రామగిరి ఖిల్లా నుంచి వచ్చే వరద నీరు, సెంటినరీ కాలనీ సిటూ క్వార్టర్స్, రాంనగర్ నుండి వచ్చే మురికి నీరు / వరద నీరు బయటకు వెళ్లడానికి కొత్తకుంటలో భారీ కాలువ/ నాళా తవ్వారు. దీనిలో భాగంగా ప్రభుత్వ పాఠశాల ఎంఈవో కార్యాలయం మధ్య నుంచి చిన్న కాలువను, భారీ లోతుతో తవ్వారు. ఇక ఇక్కడ అసలు కథ ప్రారంభమయ్యిందని తెలిపారు. పాఠశాల కాలువకు రక్షణ లేదు. భారీగా వరదనీరు ప్రవహించే సమయంలో విద్యార్థులు ఇందులో పడిపోయే ప్రమాదం పొంచి ఉంది. రక్షణ లేకుండా వాగును కాలువగా చేసిన అధికారులు తక్షణమే పరిశీలించి, రక్షణ చర్యలు చేపట్టాలి. పాఠశాల ప్రారంభానికి ముందే తమకు విన్నవిస్తున్నాం. కాబట్టి ఎలాంటి హాని జరిగిన సింగరేణి అధికారులే బాధ్యత వహించవలసి ఉంటుంది. అలాగే రక్షణ చర్యలు చేపట్టాలని ఆమె కోరారు.

# సింగరేణి లో 5 గురు వెల్ఫేర్ ఆఫీసర్ల నియామకం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ లో పలువురు నూతన వెల్ఫేర్ ఆఫీసర్లను నియమిస్తూ యాజమాన్యం బుధ వారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్జీ-3 ఓసీపీ-2 కు కె.కళ్యాణ రాజమనోహర్, అడ్రియాల గనికి ఆది మధు, ఎల్లందు కోయ గూడెం ఓసీపీ కి సిరిమల్లె అశోక్, కొత్తగూడెం కిష్టారం ఓసీపీ కి కాసబోయిన శ్రీనివాస్, జీడీకే-2,2ఏ గనికి దాసరి నాగరాజు ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం

**సూర్య మల్యాల**

మండలంలోని రాంపూర్ గ్రామంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, జగిత్యాల నుండి శాస్త్రవేత్తలు అగ్రికల్చర్ డిపార్ట్మెంట్‌తో అనుసంధానమై రైతుల ముందుకు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ రైతులకు సాగు నీటి యాజమాన్యం, పంట మార్పిడి, చెట్లను పెంచడం హార్యవరణాన్ని కాపాడడం మొదలగు అంశాల మీద అవగాహన కల్పించారు.వరి పంటలో నీటి తడులు పంట ఏ ఏ దశలలో ఇస్తే అధిక దిగుబడులు సాధించి నీటిని ఆదా చేయవచ్చు అనే అంశం మీద రైతులకు వివరించారు. పంట మార్పిడి చేయడం వలన చేకూరే లాభాలను మరియు పర్యావరణాన్ని కాలుష్యం కాకుండా చెట్లు పెంచడం ద్వారా పర్యావరణాన్ని ఏ విధంగా కాపాడవచ్చు అని అంశాల మీద అవగాహన కల్పించారు.రైతులకు యూరియా, ఇతర ఎరువుల వాడకం, తెగుళ్ళు, పురుగు మందుల వాడకం, రశీదు తీసుకోవడం, విత్తన శుద్ధి చేసుకోవడం మొదలగు అంశాల మీద అవగాహన కల్పించారు. సూచించిన మేరకు మాత్రమే యూరియా వాడాలని లేని యెడల పురుగులు, తెగుళ్ళ ఉధృతి పెరగడమే కాకుండా పర్యావరణ కాలుష్యంతో పాటుగా పెట్టుబడులు పెరిగిపోతాయని సూచించారు. మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ మాట్లాడుతూ రైతులు వరి కాల్చకుండా నేలలో కాలియదున్నాలని, పంట అవశేషల యజమాన్యం మరియు చీడ పీడల నివారణకు వేసవిలో లోతు దుక్కులు దున్నలని సూచించారు. అదేవిధంగా వేసవిమొక్కజొన్న పంటలనే కాకుండా పామాయిల్ పంటను వేసుకోవడం వల్ల అధిక ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం సంఘం ఆ వారంలో ఉసిరి మొక్కను నాటారు ఈ కార్యక్రమంలో జగిత్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త డా.ఎన్ సాయినాథ్, డా. ఇ.రజనీకాంత్, ఆగ్రోనోమి శాస్త్రవేత్త, ఏఈవోలు కే. శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి కే. భూపతి రెడ్డి, మోహన్ రెడ్డి, ఎన్.తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రైతులు యూరియా వినియోగాన్ని తగ్గించాలి

**- జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ మదన్ మోహన్ రెడ్డి**

**- మామిడిపల్లిలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం**

**సూర్య కోనరావుపేట**

రైతులు యూరియా వినియోగాన్ని తగ్గించాలని జిల్లా ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ డా.మదన్ మోహన్ రెడ్డి సూచించారు. బుధవారం కోనరావుపేట మండలంలోని మామిడిపల్లిలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం,వ్యవసాయ శాఖ సంయుక్తంగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరూ యూరియా వాడకాన్ని తగ్గించి, సమగ్ర నీటి యాజమాన్య పద్ధతులను వాడి అధిక దిగుబడులు పొందాలని సూచించారు. అలాగే రాబోవు 10 రోజుల పాటు జిల్లాలో వివిధ గ్రామాలలో జరిగే ఈ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని కోరారు. అలాగే ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ శాస్త్రవేత్తలు ఈ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో ఉన్న ఆరు అంశాలను రైతులకు వివరించి, ఆరు అంశాలను పాటిస్తామని రైతులందరూ అధికారులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. తదుపరి రైతులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు తెలియజేశారు. అలాగే మండల -

**- వ్యవసాయ అధికారి సందీప్ మాట్లాడుతూ...**

ఫార్మర్ రిజిస్ట్రీ యొక్క ముఖ్య ఉద్దేశాన్ని తెలుపుతూ, రైతులతో రిజిస్ట్రేషన్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సంచాలకులు రామారావు, జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డా. ఏం. రాజేంద్ర ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి సందీప్, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రవంతి, సహజ, పద్మ, రమేష్, రావేప్ విద్యార్థినులు, ఆదర్శ సొసైటీ చైర్మన్ కిషన్ రెడ్డి, శ్రీరామ సొసైటీ చైర్మన్ రాంప్రసాద్, ఉత్తమ రైతులు పాల్గొన్నారు.



## ప్రముఖులకు సన్మానం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణానికి చెందిన వివిధ రంగాల్లోని ప్రముఖులకు బుధవారం సిద్ధార్థ నగర్ సొసైటి ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది. మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, హెడ్ నర్స్ దాసరి సరళ, ఏఎస్ఐ బండ సంపత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ స్వరూప, ముత్యం రావు ఇటీవల జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన బత్తుల మానసలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ నగర్ కాలనీ అధ్యక్షుడు సాగి వీరభద్రరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య పాల్గొని సన్మాన గ్రహీతలకు శాలువాతో సన్మానించి బొకే అందజేశారు. ఒకే వేదికపై నాలుగు వివిధ హోదాలో ఉన్న ప్రధానమైన శాఖల వ్యక్తుల్ని పరిచయం చేసుకుని వారు ప్రజలకు అందించిన ఉత్తమ సేవలను ప్రశంశ అందజేయడం అదృష్టంగా బావిస్తున్నట్లు ఆయన అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు కానీ ప్రజా ప్రతినిధులు కానీ ప్రజలకు ఉత్తమమైన సేవాలం నిర్వాకులను అభినందించారు. కాలనీ అధ్యక్షులు వీరభద్రరావు మాట్లాడుతూ కాలనీ పేరుతో ఒక సొసైటీని ఏర్పాటు చేసుకొని సేవా, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు అత్యుత్తమ సేవలందిస్తున్న ప్రభుత్వ, ప్రభుత్వేతర వ్యక్తులకు ప్రోత్సాహకాలు ఇస్తూ వారిని ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా మా వంతు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తోట రాజేంద్రప్రసాద్, బిజెపి నాయకులు ముత్యం రావు, పివి సేవా సమితి అధ్యక్షుడు కార్యదర్శి టి. వెంకట రెడ్డి, బి. మనోజ్, పిడి రాజిరెడ్డి, జి. రవీందర్, యన్. తిరుపతి రెడ్డి, మాడ రాజిరెడ్డి, యు. రాజమౌళి, సంపత్ రావు, శ్రీనివాస్, బిల్డర్ శ్రీనివాసరావు, జి. రవీందర్, పద్మశాలి నాయకులు జయవర్ధన్, గుణసాగర్, చిలకమారి శ్రీనివాస్, యన్. తిరుపతి రెడ్డి, కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి, స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి వేడుకలు బుధవారం హుజురాబాద్ లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో ఎస్కే ఫయాజ్ వర్ధినేని లింగారావు, రామగిరి అంకూస్, ప్రతాప రాజు, శివ, కోటేశ్వరరావు, ఆడెపు రవీందర్, ఇనుగాల గోవర్ధన్, పూదారి రమేష్, జూపాక మల్లారెడ్డి, మాడిశెట్టి అశోక్, కామని రాజేశం, బత్తిని సంజీవ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర, జాతీయ ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు

**సూర్య, హుజురాబాద్**



దళిత యువకుడు పై దౌర్జన్యం చేసిన సైదాపూర్ ట్రైన్ ఎస్ఐ భార్గవ్‌పై రాష్ట్ర జాతీయ ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు టిపిసిసి ఎస్సీ డిపార్ట్ మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్ తెలిపారు. ఈ సమావేశంలో టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ జీడి రవితేజ న్యాయవాది, హుజురాబాద్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు చెల్పూరి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మ హత్య

**సూర్య,రాయికల్**

మండలంలోని అల్లిపూర్ గ్రామానికి చెందిన సిరిపురం శ్రీహరి(47) అనే వ్యక్తి అప్పుల బాధతో ఉరేసుకుని ఆత్మ హత్యకు పాల్పడినట్టు రాయికల్ ఎస్సై సుధీర్ రావు తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం మృతుడు శ్రీహరికి అప్పులు అధిక మవడంతో, అప్పులు తీర్చ లేనేమోనని మనస్థాపానికి గురై, జీవితంపై విరక్తి చెంది బుధవారం తన ఇంటిలో గల బెడ్ రూమ్లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని కొన ఊపిరితో ఉండగా,అతన్ని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా,చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మరణించినాడని మృతుని భార్య సిరిపురం అంజలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## విద్యుత్ షాకుతో గొర్రె మృతి

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం లింగన్నపేటలో విద్యుత్ షాకుతో గొర్రె మృతి చెందింది. వివరాలు ఇలా ఉన్నాయి. లింగన్నపేట కు చెందినగొర్రెలకాపరి మెండే బాలమల్లయ్య గొర్రెలు గంభీరావుపేట లింగన్నపేట గ్రామాల శివారులో రోజు మాదిరిగా మేతకు తీసుకెళ్లాడు. మంగళవారం ఈదురు గాలులతో భారీ వర్షం కురిసి విద్యుత్ వైర్లు తెగి కింద పడ్డాయి. అటుగా వెళ్లిన గొర్రెలు విద్యుత్ షాకు గురయ్యాయి. నాలుగు గొర్రెలకు గాయాలు కాగా ఒక గొర్రె మృతి చెందింది.చనిపోయిన గొర్రెవిలువ సుమారురూ 10వేల వరకు ఉంటుందని, తమను ఆదుకోవాలని బాధితుడు గొర్రెల కాపరి బాల మల్లయ్య కోరారు.

## ఉచిత ఓల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోండి

**- ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 ఏరియాలోని సింగరేణి ఉద్యోగులు, మాజీ ఉద్యోగుల, పరిసర మరియు ప్రభావిత ప్రాంత గ్రామాల నిరుద్యోగ యువకులకు ఉచిత ఓల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణ ఇస్తున్నట్లు ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ఒక పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. పదో తరగతి పాసై, ఏంవిటిసి మోడల్ 2 సర్టిఫికెట్, హెవీ గూడ్స్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి మూడేళ్ల అనుభవం ఉన్న పరిసర/ ప్రభావిత గ్రామాల నిరుద్యోగ యువకులకు ఉచిత వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఈ శిక్షణకు టిటిసి, ఆర్జీ-1 ఏరియాలో 12 రోజుల పాటు థియరీ & ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 31వ తేదీ లోపు ఆర్జీ-2 ఏరియా ఎంవిటిసి కార్యాలయంలో స్వయంగా హాజరై దరఖాస్తుల అందజేయాలని, నిరుద్యోగ యువకులు ఈ శిక్షణను అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ శిక్షణ 02.06.2025 నుంచి ప్రారంభమవుతుందని కూడా తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం ధర్మారంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంగలి వెంకన్న గౌడ్ భూమి పూజ చేశారు. అనంతరం ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ఇల్లు లేని పేదలందరికీ ఇండ్లు ఇవ్వాలని సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు ఇవ్వడమే ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ధ్యేయమని అన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ ఇప్ప రాములు, ఏఈ సాయి ప్రియ, నాయకులు శ్రీనివాస్ గౌడ్, పర్శరాములు, అంజయ్య, శ్రీనివాస్, హరీష్, తిరుపతి, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఫార్మర్ రిజిష్ట్రీలో నమోదు చేసుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

డిజిటల్ పట్టా పాస్ బుక్ కలిగిన ప్రతి రైతు కూడా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలని రామగిరి మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ తెలిపారు. రామగిరి మండలం బేగంపేట గ్రామంలో ఫార్మా రిజిస్ట్రేషన్ చేసే విధానాన్ని ఆయన పరిశీలించారు. రైతులు తమ ఆధార్ కార్డు , ఆధార్ కార్డు అనుసంధానించ బడిన మొబైల్ తో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద ఫార్మర్ రిజిస్టర్ నమోదు చేసుకోవాలని తెలిపారు. ఆధార్ తో దేశంలోని ప్రతి పౌరుని కి గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతి రైతుకు 11 నెంబర్లతో విశిష్ట సంఖ్య (యూనిక్ కోడ్ ) ని కేటాయించాలని కేంద్రం నిర్ణయించిందని, వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలని సంకల్పంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ ప్రాజెక్టును చేపట్టడం జరుగుతుందన్నారు. భూమి ఉన్న ప్రతి రైతు



తనకు ఉన్న భూములకు సంబంధించిన వివరాలతో కూడిన సమాచారంతో ఈ ఫార్మర్ రిజిస్ట్రీ నిర్వహించబడుతుందని, రెవెన్యూ శాఖ ద్వారా సేకరించిన భూయాజమాన్య వివరములను రైతు యొక్క ఆధార్ సంఖ్యను అనుసంధానం చేయడం ద్వారా ఈ ఫార్మర్ ఐడి ని కేటాయించడం జరుగుతుందన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు ఏ రకమైన చట్టబద్ధ యాజమాన్య హక్కును కల్పించదు కేవలం రెవెన్యూ శాఖ వద్ద ఉన్న భూ యాజమాన్య వివరాలను ప్రామాణికంగా తీసుకుని ఈ రైతులకు ఫార్మర్ ఐడి కేటాయించడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు. పీఎం కిసాన్ లబ్ధిదారులకు తదుపరి విడత లబ్ధి పొందుటకు ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంబంధించిన పథకాలు అయిన రైతు భరోసా , రుణమాఫీ తదితర రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రీకి ఏ రకమైన సంబంధం లేదు అని తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రీ కొరకు రైతులు సంబంధించిన వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు నవీన్, అరవింద్, మౌనిక, రైతులు పాల్గొన్నారు.

## నియోజక వర్గంకు ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరి పట్ల

# కాంగ్రెస్ నాయకుల హర్షం , పాలాభిషేకం

**సూర్య - కథలాపూర్**

వేములవాడ నియోజక వర్గంకు యంగ్ ఇంటిగ్రేటెడ్ రే సిడెన్షియల్ స్కూల్ మంజూరి పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలకుల చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించారు. బుధ వారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క, బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగరాజు లు



మాట్లాడుతూ గత ప్రభుత్వం (బి ఆర్ ఎస్ ) గడిచిన పది సంవత్సరాల కాలంలో విద్యార్థులను పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల కాలంలోనే 25 ఎకరాల విస్తీర్ణంలో రూ : 200 కోట్ల రూపాయలతో అంతర్జాతీయ ప్రమాణాలతో , కుల మతాలకతీతంగా విద్యార్థుల భవిష్యత్తు కోసం ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మించడం ప్రజా ప్రభుత్వ చిత్త శుద్ధి కి నిదర్శనమని అన్నారు.అనంతరం పాటాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పి సి సి కార్యవర్గ సభ్యుడు తొట్ల అంజయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబటి రాధ కృష్ణ, క లైడ గంగాధర్,పులి హరి ప్రసాద్, వెగ్యరపు శ్రీహరి, జవ్వాజి ఆదిరెడ్డి, జవ్వాజి రవి, వార్తినేని లింగ రావు, కారపు గంగాధర్, లాకవత్ రమేశ్, ఆకుల శంకర్, పాల నవీన్, ముదాం శేఖర్, పంజాల సత్యనారాయణ గౌడ్,తలారి మోహన్, కూన అశోక్, బజాజ్ మహేష్, నాసర్ , అంజు గౌడ్, బోదాసు నర్సయ్య, శ్రైఫ్ తదితరులు పాల్గొన్నారు.

# తడిచిన ప్రతి గింజను కొనుగోలు చేయాలి

**బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య**

**సూర్య, చందుర్తి**

ఆరుగాలం శ్రమి ంచి అన్న దాతలు పండించి న వరి ధాన్యం కొనుగో లు చేయడంలో జరుగుతున్న జాప్యంతో రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారని, వర్షాలకు తడిసిన



ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జోగాపూర్ అనుబంధ గ్రామమైన గుడిపేటలో తడిసిన వరి ధాన్యాన్ని రైతులతో కలిసి ఎల్లయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి వరి కోసి రెండు నెలలు కావస్తున్నప్పటికీ ధాన్యం కొనుగోలు పూర్తి కాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని విమర్శించారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి కాకపోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.. కళ్ళముందే ధాన్యం పాడైపోతుంటే రైతులు కంటతడి పెడుతున్నారని ఎల్లయ్య బాపోయారు. అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి తడిసిన ప్రతి గింజలు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని లేని పక్షంలో ప్రభుత్వంపై రైతులతో కలిసి ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు అమరబండ శ్రీనివాస్, అమరబండ మల్లేశం, పట్టెంలా శంకర్, రాకేష్, ఎండి సమీర్, బోర్గాయ రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మద్ ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

**-యూట్యూబర్ చిలుక ప్రవీణ్ పై చర్య తీసుకోవాలి**

**సూర్య-కోరుట్ల**

మొహమ్మద్ ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని కోరుట్ల మైనార్టీ సోదరులు పేర్కొన్నారు. బుధవారం మహమ్మద్ ప్రవక్త పై యూట్యూబర్ చిలుక ప్రవీణ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు చర్యలు తీసుకోవాలని కోరుతూ జామితే ఐలే హదీస్ ఆధ్వర్యంలో




ముస్లిం సోదరులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అన్వర్ సిద్దీఖీ మాట్లాడుతూ చిలుక ప్రవీణ్ యూ న్యూస్ అనే యూట్యూబ్ ఛానల్ నడుపుతూ మత విద్వేషాలు రెచ్చగొడుతూ ఇస్లాం, మొహమ్మద్ ప్రవక్త (సల్లెల్లా హు అలైహ్ వ్సాం) పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రవక్త 14 వివాహాలు చేసుకున్నారని యూట్యూబ్లో తప్పుగా ప్రచారం చేస్తున్నాడని, 90 సంవత్సరాల వయసులో 25 సంవత్సరాల యువతిని వివాహం చేసుకున్నాడని అసత్య ప్రచారాలు చేస్తున్నాడని ఆరోపించారు. దీంతో ముస్లింలు మనోభావాలు దెబ్బతినే లాగా ఉన్నాయని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే లాగా ఉన్నాయిని ఆరోపించారు.దీనిపై ప్రవీణ్ ను అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ప్రచారం చేస్తున్న యూట్యూబ్ ఛానల్ లను నియంత్రించాలని, నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకొని, కేసులు పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జామితే ఐలే హదీస్ పట్టణ కమిటీ సభ్యులు ఫారుక్, అలీం, మీర్జా బాబా, షకీల్, ఇర్ఫాన్, బాషు బాయ్, యూసుఫ్, న్యాయవాదులు మాజార్,ఫసీ ఉద్దీన్, మహమ్మద్ వకీల్,ఖారీ తదితరులు పాల్గొన్నారు.

# హార్టికల్చర్ డిప్లొమా కు దరఖాస్తు చేసుకోండి

**-ప్రిన్సిపాల్ డా.బచ్చా నవీన్ కుమార్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ లోని హార్టికల్చర్ డిప్లొమా కోర్సు లకు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డా.బచ్చా నవీన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ హార్టికల్చర్ యూనివ ర్శిటీ పరిధిలో 2025-26వ సంవత్సరానికి అడ్మిషన్ లు తీసుకోవడం జరుగుతుందని, 40 సీట్లు ఉన్నా యని ఆయన తెలిపారు. పాలిసెట్-2025 పరీక్ష వ్రాసినవారు, 10వ తరగతి ఉత్తీర్ణత తో పాటు ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన వారు కూడా అర్హులని వారు తెలిపారు. మిగతా వివరాలకు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఎస్ కెఎల్ టిజిహెచ్ యు. ఎసి.ఇన్ కు సంప్రదించాలని తెలిపారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లి కొలువు ఉత్సవాలు ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామంలో ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి కొలువు ఉత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభమ య్యాయి. ఉదయం పెద్దమ్మ తల్లి కి అభిషేకం, గణపతి పూజ, పుణ్యా వచనము, పంచామృత అభిషేకం, అలంకరణ, మంగళ హారతి నిర్వహించారు. అలాగే మహిళలు భారీ ఎత్తున ఇంటింటికి బోనాలు తీసి తమ ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లికి సమర్పించారు. ఉదయం పెద్దమ్మ తల్లికి పాలపొరక వేయడం జరిగింది. ముదిరాజ్ భక్తులు హాజరయ్యారు. ఈ వేడుకలకు గాను వివిధ ప్రాంతాల్లో నుండి వారి వారి కుటుంబ సభ్యులు మరియు బంధువులు హాజరయ్యారు. గురువారంతో పెద్దమ్మతల్లి కొలువు ఉత్సవాలు పూర్తి కానున్నాయి.

## ఆర్జీ-3 ఏరియా ఎస్వోటు జిఎం గా పదవీ బాధ్యతల స్వీకరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 ఏరియా ఎస్వోటు జిఎం గా నియమితులైన యం. రామ్మోహన్ బుధ వారం ఆర్జీ-3, ఎపిఎ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు కు రిపోర్ట్ చేసి బాధ్యతలను స్వీకరించారు. ప్రస్తుతం రామ్మోహన్ ఆర్జీ-3 ఏరియాలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ గా పనిచేస్తున్నారు.ఈ సందర్భంగా పలువురు అధికారులు, ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.

## జూన్-03 న ఉపాధి సామాజిక తనిఖీ ప్రజావేదిక

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలో జూన్-03న 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహిం చడం జరుగుతుందని ఎంపిడివో జి.లలిత తెలి పారు. అదే విధంగా ఈ నెల 30వ తేదీన గుండారం, జూలపల్లి, పెంచికల్ పేట, రొంపి కుంట, జూన్-02న కమాన్ పూర్, నాగారం, గొల్లపల్లి, పేరపల్లి, సిద్దిపల్లె లో ఉపాధి గ్రామసభలు నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు.

## పోతిరెడ్డి పేటలో స్మారక క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**సూర్య, హుజురాబాద్ రూరల్:**



హుజురాబాద్ మండలం పోతి రెడ్డి పేట గ్రామంలో సోషల్ వెల్ఫేర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చందుపట్ల వెంక టేష్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ బుధవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా తెలంగాణ బిసి సిటిజన్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు వెంకటేష్ తండ్రి చందుపట్ల జనార్దన్ మాట్లాడుతూ ఆటలు యువతలో మంచి క్రమశిక్షణను, ఐకమత్యాన్ని పెంపొందించడంతో పాటు, వారు శారీరకంగా దృఢత్వాన్ని కలిగి, మానసికంగా పరిపక్వతను పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చందుపట్ల పరంధాములు, ఉప సర్పంచ్ చందుపట్ల రాజేందర్, మంతెన సురేందర్, చందుపట్ల రాజీరు, మామిడి రమేష్, టీమ్స్ కెప్టెన్లు బొల్లవేణి రాజు, బోళ్ల ప్రశాంత్, కంకణాల అంజి, తమ్మ ప్రదీప్, రాచర్ల సుమన్, బన్ని, మంతెన శ్రీనివాస్, జూపాక వెంకటేశ్వర్లు, కంకణాల అజయ్, తమ్మ రమేష్, గోగుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ లో భగ్గుమన్న వర్గ పోరు

## - పబ్లిక్ లో కొట్టుకున్న ప్రణవ్, బల్మూరి వర్గ నాయకులు

**సూర్య, ఇల్లందకుంట**

ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీలో భగ్గుమన్న వర్గ పోరులో మండలానికి చెందిన ఇరువురు కాంగ్రెస్ నాయకులు కొట్టుకున్న సంఘటన బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. సోషల్ మీడియాకు సంబంధించిన విషయంలో ఇల్లందకుంట మండల ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షులు పసునూటి అన్వేష్ పై, భోగంపాడుకు చెందిన సామాల రాజిరెడ్డి, బత్తుల మల్లేష్, భాస్కర్ లు దాడి చేయగా, అన్వేష్ పై పెదవి పగలడంతో పాటు తలపై



ఒంటిపై బలమైన గాయాలు కాగా హుటాహుటిన అతనిని జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్సను అందించడం జరిగిందని, అతని పై పెదవికి ఒక కుట్టు పడిందని, తలపై ఒంటిపై తీవ్ర గాయాలయ్యా యని అతని స్నేహితులు తెలిపారు. హుజురా బాద్ నియోజకవర్గంలో ప్రణవ్, బల్మూరి వర్గాల మధ్య వర్గ పోరుతో కాంగ్రెస్ పార్టీ ఉందని, ప్రణవ్ బాబు బల్మూరి వర్గానికి ప్రాధాన్యత ఇవ్వకుండా అణిచివేతకు గురి చేస్తున్నారని పలువురు బల్మూరి వర్గ నాయకులు కార్యకర్తలు వాపోతున్నారు. ఆ మధ్యనే ప్రణవ్ బాబు సమక్షంలోనే బల్మూరి వర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బాహాటంగానే ప్రణవ్ బాబును ఇదే విషయమై ప్రశ్నించడంతో కొంత గొడవకు దారి తీయగా ప్రణవ్ బాబు కలగజేసుకుని వారికి సర్ది



చెప్పడంతో గొడవ సద్దుమనిగింది. ఈ సమస్యను వీలైనంత త్వరలో పరిష్కరించి కాంగ్రెస్ నాయకుల మధ్య సయోధ్యకుదురుస్తేనే పార్టీకి బలం చేకూరుతుందని లేకపోతే హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలహీన పడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# అత్యుత్తమ బోధన పద్ధతులు- వినూత్న వ్యూహాలతో ఇల్లంతకుంట - మనబడి

**సూర్య, ఇల్లంతకుంట.**

వినూత్న బోధనా వ్యూహాలతో, అత్యుత్తమ పద్ధతిలో బోధన విధానాలు చేపడుతూ విద్యార్థుల పాఠశాల యొక్క సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఉడుత మహేష్ చంద్ర, స్కూల్ అసిస్టెంట్( జీవశాస్త్రం), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇల్లంతకుంటను రాష్ట్రస్థాయికి బెస్ట్ ప్రాక్టీస్ అవలంబిస్తున్న ఉపాధ్యాయులుగా రాజన్న సిరిసిల్ల నుండి ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం హైదరాబాదులోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లా నుంచి ముగ్గురు చొప్పున అత్యుత్తమ బోధనా పద్ధతులు వినూత్న పద్ధతిలో ఆలంబిస్తున్న ఉపాధ్యాయులు వారు ఆచరించిన విధానాలను రాష్ట్ర విద్యాశాఖ అధికారుల సదస్సులో వివరించినట్లు మహేష్ చంద్ర పాఠశాలలో ఆచరించిన వినూత్న పద్ధతులను వివరించారు. ఈ వినూత్న పద్ధతుల ద్వారానే తాను విద్యార్థులను వివిధ సైన్స్ కార్యక్రమాల్లో




అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో వివిధ బహుమతులు సాధించారని తెలియజేశారు. విద్యాబుద్ధులు నేర్చుకొని వెళ్లిన పూర్వ విద్యార్థులు,ప్రజా ప్రతినిధులు ఇతర పెద్దల సహాయ సహకారాలతో మనబడి అనే కార్యక్రమం ద్వారా రూ.10 లక్షల విరాళాలు సేకరించి నిర్మించిన రెండు అదనపు తరగతి గదుల విషయము రాష్ట్రస్థాయి అధికారులను, పలువురి దృష్టిని ఆకర్షించి ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. అంతేకాకుండా మహేష్ చంద్ర తాను ఇల్లంతకుంట పాఠశాలలో చదువుతున్న విద్యార్థులచే పలు సైన్స్ కార్యక్రమాల్లో సాధించిన విజయాలు మరియు భవిష్యత్తులో చేపట్టబోయే వివిధ కార్యక్రమాలను ప్రస్తావించారు.పాఠశాల విద్యార్థుల సంఖ్య పెంపుదలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చేస్తున్న కృషి మరియు విజయాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఐదు రోజులపాటు జీవశాస్త్ర ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ శిబిరంలో జిల్లా సైన్స్ అధికారి పాముల దేవయ్య,రిసోర్స్ పర్సన్స్ తిరుపతిరెడ్డి,యాద రవి ,భాస్కర్ రెడ్డి, దూస సంతోష్ , బయో సైన్స్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్,పలువురు ఉపాధ్యాయులు సన్మానించినట్లు,రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రదర్శనకు ఎంపిక కాబడిన మహేష్ చంద్రను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. ప్రేమలత, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజాప్రతినిధులు, పూర్వ విద్యార్థులు,గ్రామస్తులు అభినందించడం జరిగిందన్నారు.

## బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో గోషాల పరిశీలన

**సూర్య, వేములవాడ:**

బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో గోషాల పరిశీలన వేములవాడ దేవస్థానం గోషాలను బుధవారం పరిశీలన చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపెల్లి




శ్రీధర్ మాట్లాడుతూ రాజన్న దేవస్థానానికి కోళ్లగా మొక్కుల ద్వారా ఏటా కోట్ల రూపాయలు వస్తున్నప్పటికీ భక్తులు ఇచ్చిన గడ్డిమోపులు షెడ్లు వేసి కాపాడలేని పరిస్థితిలో అధికారులు నిర్లక్ష్యం చేస్తూ గోశాల మొత్తం బురదమయం అయినా కూడా సిసి వేయించ లేని స్థితిలో అధికారులు ప్రభుత్వం ఉన్నారని మండి పడ్డారు.అలాగే ఇక్కడ దాదాపు మూడు నుంచి నాలుగు వందల కొల్లగలకు మాత్రమే ఏర్పాట్లు ఉన్న ప్రస్తుతం 1200 పైచిలుకు కొల్లగలు ఉన్నప్పటికీ వాటిని రైతులకు పంపిణీ చేయకపోవడం శోచనీయమన్నారు. నిత్యం రెండు మూడు కొల్లగలు చనిపోతున్నప్పటికిని వాటిపట్ల చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. వెంటనే గోశాల లో సిసి ఏర్పాటు చేసి, తగినన్ని షెడ్లు నిర్మించి, సిబ్బందిని సరిపడ మందిని సమకూర్చి సంరక్షించాలన్నారు. కోళ్లగల సంరక్షణ చేయకపోతే త్వరలోనే బీజేపీ జిల్లా పక్షాన కూడా పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు కట్కం శ్రీనివాస్, యువర్ మోర్చా ఉపాధ్యక్షులు బుర్ర మనీష్ గౌడ్, ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు తడక రాజు, ప్రధాన కార్యదర్శి నేరెళ్ల సాయి, బచ్చు వంశీ, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జువ్వాడి చొక్కారావు వర్ధంతి వేడుకలు

**సూర్య కరీంనగర్**

మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ మంత్రి జువ్వాడి చొక్కారావు వర్ధంతి సందర్భంగా బుధవారం కరీంనగర్ డిసిసి కార్యాలయంతో పాటు నగరంలోని వన్ టౌన్ చౌరస్తా వద్ద గల చొక్కా రావు విగ్రహం వద్ద కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరిగింది.మొదట కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సీనియర్ కాంగ్రెస్ నాయకులు అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డితో పాటు పలువురు నాయకులు హాజరై జువ్వాడి చొక్కా రావు చిత్రపటానికి పూలమాలలు ఘన నివాళులు అర్పించారు. అనంతరం నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో చొక్కా రావు విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమానికి నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చొక్కా రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు.ఈ కార్యక్రమాలలో నాయకులు సుంకరి గణపతి, వంగల విద్యాసాగర్, ఎలగందుల మల్లేశం, నెల్లి నరేష్, నాగుల సతీష్, వెన్నం రజిత రెడ్డి, గంగుల దిలీప్, మాదాసు శ్రీనివాస్, కుర్ర పోచయ్య, పడిశెట్టి భూమయ్య, మహేష్, శ్రీరాముల రమేష్, తోట అంజయ్య, పర్వత మల్లేశం, రాచర్ల పద్మ, అనరసు కుమార్, మూల జైపాల్, చింతల కిషన్, కన్నం అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.



# కమిషనర్ కు వినతిపత్రం

**సూర్య, హుజురాబాద్:**

హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని 29వ వార్డులో మంజూరైన హెల్త్ సెంటర్ ను మరొక స్థలంలో నిర్మించాలని ఆ స్థలంలో మహిళ కమ్యూనిటీ భవనాన్ని నిర్మించాలని కోరుతూ బుధవారం పలువురు



మహిళలు మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రముఖులు, మహిళలు పాల్గొన్నారు.

## సీపీఐ జిల్లా కార్యదర్శిగా పంజాల శ్రీనివాస్

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ సీపీఐ జిల్లా కార్యదర్శిగా పంజాల శ్రీనివాస్ నియమితుడయ్యాడు. 2025 మే 27,28 తేదీలలో మధు గార్డెన్ లో జరిగిన సిపిఐ 23వ మహాసభలో సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఎన్నికవ్వడం జరిగింది. హుజూరాబాద్ మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన పంజాల శ్రీనివాస్ 2003 లో అఖిల భారత విద్యార్థి సమాఖ్య.( ఏఐఎస్ఎఫ్) లో చేరి..2004లో ఏఐఎస్ ఎఫ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.2005 ఉమ్మడిజిల్లా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శిగా,2010 అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా,2012లో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్నికయ్యాడు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యుడిగా బాధ్యతలు నిర్వహించినాడు.2018 లో సిపిఐ కరీంనగర్ నగర కార్యదర్శిగా..జిల్లాల పునర్విభజన తర్వాత కరీంనగర్ జిల్లా సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా,కార్యవర్గ సభ్యులుగా నేటి వరకు బాధ్యతలు నిర్వహించినారు.



## అకాల వర్షానికి కూలిన పాఠశాల భవనం

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలం మంగ ళపల్లిలో అకాల వర్షానికి పాఠ శాల భవనం బుధవారం కూలి పోయింది. పాఠశాల భవనం శిథిలావస్థలో ఉన్న అధికారులు మరమ్మత్తులు చేయకపోవ డంతో వర్షానికి కూలిపోయిందని గ్రామస్తులు తెలిపారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాన్ని తొలగించి నూతన పాఠశాల భవనం మంజూరు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు



## ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు

**సూర్య మల్లాపూర్**

రెక్కాడితెకాని కడుపు నిండని ఆ పేద కుటుంబానికి పెద్ద కష్టం రావడంతో ఆర్థిక స్తోమత లేక ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తుంది. మండలంలోని రేగుంట గ్రామానికి చెందిన నల్ల దివ్య (29) గత




కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ వెన్నెముక, కాళ్ల ఎముకలు అరిగి నడవలేని దీన స్థితిలో ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. అయితే ఆమెకు ఆపరేషన్ చేయాలని అందుకు 8లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. నిరుపేద కుటుంబం కావడంతో దాతలు స్పందించి ఫోన్ పే 7981590309 ద్వార చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం అందించాలని కోరుతున్నారు.

## పజా ప్రభుత్వం లో అర్హులైన ప్రతి పేదవాడికి నీడ

### -ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**కొడిమ్యాల సూర్య**

కొడిమ్యాల మండల కేంద్రం లో బుధవారం నిర్వహించిన ఇందిర మ్మ ఇళ్ల ప్రొసిడింగ్ పత్రాలను అందజేస్తు ఎమ్మెల్యే మాట్లాడుతు.



ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి పేదవాడికి నీడ వుండాలని రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం మొదటి విడతలో భాగంగా చొప్పదండి నియోజక వర్గానికి 3500 ఇండ్ల చొప్పున కేటాయించి నేడు కొడిమ్యాల మండల కేంద్రంలో 444 అర్హులైన పెద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల యొక్క ప్రొసిడింగ్ పత్రాలను "జిల్లా కలెక్టర్" తో కలిసి అందచేసిన గౌరవ చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ మేడిపల్లి సత్యం. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు

# కొండా లక్ష్మణ్ బాపూజీని తెలంగాణ జాతిపితగా ప్రభుత్వం ప్రకటించాలి

## - కొండా లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్ వ్యవస్థాపకులు రాపోలు జ్ఞానేశ్వర్

**సూర్య కరీంనగర్**

నిజాం నిరంకుశ వ్యతిరేక పోరాట యోధుడు, జాతీయ ఉద్యమ నాయకుడు, తెలంగాణ తొలి మలిదశ ఉద్యమ నాయకుడు,మాజీమంత్రి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీని "తెలంగాణ జాతిపిత"గా ప్రభుత్వం ప్రకటించాలని కొండా లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్ వ్యవస్థాపకులు రాపోలు జ్ఞానేశ్వర్, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ వాసాల రమేష్, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు మెతుకు సత్యం అన్నారు. కరీంనగర్ లోని పద్మశాలీ సంక్షేమ ట్రస్ట్ భవన్లో బుధవారం కొండా లక్ష్మణ్ బాపూజీ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ జాతీయ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ క్రియాశీలక పాత్ర పోషించాడని, ఆంధ్ర మహాసభకు నాయకత్వం వహించాడని అన్నారు. నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప నాయకుడనీ అన్నారు. బీసీ ఉద్యమ నిర్మాతగా, సహకార సంఘాల వ్యవస్థాపకుడిగా, ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా గొప్ప పేరును సంపాదించుకున్నాడని కొనియాడారు.1952 -1970 వరకు



పలుమార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రజలకు సేవలు అందించాడనీ అన్నారు. తెలంగాణ ఉద్యమానికి మద్దతుగా 1969లో మంత్రి పదవికి రాజీనామా చేసి ఉద్యమంలో పాల్గొన్నాడనీ గుర్తు చేశారు. తెలంగాణ మొదటి దశలో ఉద్యమంలో 87 ఏళ్ల వయసులో తెలంగాణ కోసం ఉద్యమాలు చేపట్టాడని అన్నారు. తుది శ్వాస వరకు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన గొప్ప మహనీయుడని అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సర్వస్వం త్యాగం చేసిన గొప్ప త్యాగశీలి అని అన్నారు. బాపూజీ రాష్ట్రానికి చేసిన సేవలు ప్రభుత్వం గుర్తించి జూన్ 2న తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని "తెలంగాణ జాతిపిత"గా కొండా లక్ష్మణ్ బాపూజీ ని గుర్తించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భారతరత్న కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపాలని వారు ముఖ్యమంత్రిని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా జూన్ 2న తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ కార్యక్రమాలను చేపట్టినట్లు పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాల్లో అన్ని కులాలకు చెందిన వారు పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి వోల్లాల కృష్ణహరి, కోశాధికారి అల్ల భద్రయ్య,పోపా జిల్లా అధ్యక్షుడు పోలు సత్యనారాయణ, నాయకులు జె ల్ల నరేందర్, రవికుమార్, అను మల్ల రాజు, పాము రాజేశం తదితరులున్నారు.

# లింగపూరులో ఋతు పరిశుభ్రత దినోత్సవం

**సూర్య - మానకొండూర్ :**

కిషోరబాలికలు,మహిళల ఆరోగ్యా దృష్ట్యాఋతు పరిశుభ్రత దినోత్సవం కార్యక్రమం బుధవారం లింగాపూర్ గ్రామం లో నిర్వహించారు.ఈ సందర్భంగా వెల్ది పీ.హెచ్.సి మెడికల్ ఆఫీసర్ డా. వెంకటేష్ మాట్లాడుతూ ఋతుస్రావం గురించి బహిరంగంగా మాట్లాడేలా,అలాగే కళంకాన్ని తొలగించేలా ఈ కార్యక్రమం ప్రోత్సహిస్తుందన్నారు. సాధారణంగా 13 నుండి 16 సంవత్సరాల వయసులో కిషర బాలికలలో ఋతు చక్రం ప్రారంభం అవుతుందని 3 నుండి 5 రోజుల వరకు కొనసాగతుందన్నారు.ఒక్కసారి ప్రారంభం అయిన తర్వాత ప్రతి 28 నుండి 45 రోజుల కి ఒకసారి పునః ప్రారంభం అవుతుంద తెలిపారు.ఇలా 45సం.నుండి 50 సంవత్సరాల వరకు మహిళలుకు



జరగవచ్చున్నారు.ఈ సమయం లో 15 నుండి 60 మిల్లి లీటర్ ల రక్తం బయటకు వస్తుంది అందుకోసమే ఐరన్ ఎక్కువగా ఉండే బెల్లం,ఆకుకూరలు, ఖర్జూరం, కాల్షియయ్ ఎక్కువగా ఉండే పాలు, పెరుగు,గుడ్లు,అదే విదంగా పండ్లను తీసుకోవాలని బాలికలకు మహిళలకు తెలిపారు. 3 నుండి 4 గంటలకొకసారి పాడ్స్ ని తప్పకుండా మార్చుకోవాలని ఉపయోగించిన పాడ్స్ ని ప్రత్యేక మైన చెత్త కుండి లో వేయడం గాని లేదా వాటిని కాల్చివేయాలని తెలియజేశారు. పాడ్స్ కాకుండా వస్త్రాలు వాడే వారు తప్పకుండ కాటన్ వస్త్రాలానే వాడాలని, ఉతికి తప్పనిసరిగా సూర్య రష్మి తగిలేలా ఆరేసి ఇస్త్రీ చేసుకుని ఇన్ఫెక్షన్ అవకుండా చాలా జాగ్రత్తగా భద్రపరుచుకోవాలన్నారు.ఋతుక్రమం లో శు భ్రంగా తగిన జాగ్రత్తలు తీస్కుని, ఇంటిలోని కిచెన్ లొాకి గాని లేదా పాఠశాలకి, కళాశాల కి గాని నిరంభ్యంతరంగా వెళ్ళవచ్చుఅని ఎలాంటి మూఢనమ్మకాలనీ పెట్టుకోకూడదన్నారు.అతిగా రక్తం వచ్చినా, దుర్వాసన వచ్చిన వెంటనే సమీప ఆరోగ్య కార్యకర్తలని సంప్రందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో లింగాపూర్ పంచాయతి కార్యదర్శి సుస్మిత,ఏఎన్ఎం కళావతి, బాలికలు మహిళలు తదితరులు పాల్గొన్నారు..

# ఎస్ ఆర్ ఆర్ కళాశాలలో బ్యూటీషియన్ కోర్సు

## - విద్యార్థినులకు షీ టీం అవగాహన కార్యక్రమం

**సూర్య కొత్తపల్లి**

ఎస్ఆర్ఆర్ కళాశాలలో బ్యూటీషియన్ కోర్సు విద్యార్థినిలకు షీ టీం అధికారి గౌరవ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలత మహిళల భద్రతే షీ టీం లక్ష్యమని పేర్కొన్నారు ప్రస్తుతము సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను వారికి ఏ విధంగా షీ టీం భద్రత కల్పిస్తుందని విద్యార్థులకు అవగాహన కల్పించారు .మహిళలపై ఇవ్ టీజింగ్ / అరాచకాలు కానీ జరిగినప్పుడులేదా ఇతరులు ఎవరైనా అలా మహిళలపై అఘాత్యాలు చేసినప్పుడు కూడా షీ టీం ను వారు నిర్భయంగా సంప్రదించాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలత తెలిపారు.విద్యార్థినిలు అడిగే 'అన్నిప్రశ్నలకు కూడా సమాధానం ఇచ్చారు షీ టీం యొక్క వాట్సాప్ నెంబర్ 8712670759 . ఈ నెంబర్ ను ప్రతి ఒక్క విద్యార్థిని తమ యొక్క చరవాణిలో నిక్షిప్తం చేసుకోవాలనిమరియు ఈ నెంబర్ను ఇతర



మహిళలకు కూడా తెలియజేయాలని ప్రతి మహిళ దగ్గర ఈ నెంబరు ఉండాలని తెలిపారు. ఏదైనా ఆపద సంభవించినప్పుడు ఈ వాట్సాప్ నెంబర్ ని వినియోగించాలని పేర్కొన్నారు ఏ మహిళా కానీ ఏ విధంగానైనా అభద్రత భావం, అసౌకర్యము కలిగినప్పుడు 100 నెంబర్ కు కూడా చరవాణి ద్వారా ఫోన్ చేయవచ్చు అని తెలిపారు ఈ కార్యక్రమము ఎస్ ఆర్ ఆర్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కల్వకుంట్ల రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమములో కళాశాల సిబ్బంది బ్యూటీషియన్ కోర్సు కోఆర్డినేటర్ డాక్టర్ కిరణ్ మై కళాశాల బ్యూటిషన్ కోర్స్ ట్రైనింగ్ లీనా బ్యూటీ ఈ కోర్సు అసిస్టెన్స్ సమత ,ఇతర అధ్యాపక బృందము పాల్గొన్నారు.



# అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**సూర్య,భీమ్గల్**

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించే బాధ్యత బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునిల్ కుమార్ తీసుకోవడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొదిరే స్వామి పేర్కొన్నారు. బుధవారం పట్టణం లోని ఐదో వార్డు లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కొరకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని అర్హతలు ఉండి ఇల్లు రాని వారు సంప్రదించాలని సూచించారు. ప్రతి పక్షం మాటలు నమ్మవద్దని కోరారు. పార్టీలకు అతీతంగా అర్హులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కన్నె సురేందర్, ఐదో వార్డ్ ఇంచార్జి నల్లూరి శ్రీనివాస్, ఆరెపల్లి నాగేంద్ర బాబు, సురేష్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలం వ్యాధులు రాకుండా చర్యలు

**సూర్య,భీమ్గల్**



వర్షాకాలం వ్యాధులు ప్రభలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్ అన్నారు.బుధవారం భీమ్గల్ పట్టణంలోని ఒకటో వార్డ్ లో వర్షం నీరు నిలువ కుండా మురికి కాలువలను శుభ్రం చేయించారు. జేసీబీ సహకారంతో కాలువల్లో పేరుకు పోయిన చెత్తను తొలగించడం జరిగింది. చెత్త పేరుకు పోవడం ద్వారా వర్షం నీరు నిలిచి దుర్గంధం వెదజల్లడంతో పాటు దోమలు విపరీతంగా పెరిగే అవకాశం ఉంది. వార్డ్ ప్రజల వినతి మేరకు కాలనీ లోని దాదాపు అన్ని మురికి కాలువలను శుభ్రం చేయించడం తో పాటు వర్షం నీరు దిగువ ప్రాంతాలకు వెళ్లేందుకు అనుకూలంగా కాలువలు శుభ్రపరిచారు. మురికి కాలువల్లో నుండి తొలగించిన చెత్తను ట్రాక్టర్ ల ద్వారా డంపింగ్ యార్డ్ కు తరలించారు. వర్షాకాలం ప్రారంభం లోనే సమస్యలు గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవడం పై కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎల్లారెడ్డి నియోజకవర్గానికి 200 కోట్లతో యంగ్ ఇండియాస్కూల్

## -పేదవారికి ఆధునిక విద్యలో విప్లవాత్మక మార్పు

## -సొసైటీ వైస్ చైర్మన్ మత్తా మాల ప్రశాంత్ గౌడ్.

## -కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వినోద్ గౌడ్

**సూర్య ఎల్లారెడ్డి**





ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ అపార కృషిఫలితంగా రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ కు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసినట్లు ఎల్లారెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ మత్తమాల ప్రశాంత్ గౌడ్, ఎల్లారెడ్డి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వినోద్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధిలో మరో మైలురాయి కి చేరుకుందని , ప్రజల ఆశయాలు, అవసరాలను గమనిస్తూ విద్యను శక్తివంతమైన మార్గంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో కృషి చేస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆశయానికి ఒక నిదర్శనం అని పేర్కొన్నారు. రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ పేద విద్యార్థుల కు అంతర్జాతీయ ప్రమాణాల విద్య,ఆధునిక సాంకేతికతతో పాటు ప్రపంచ స్థాయి వసతులు రూ.70 కోట్లతో అడ్వాన్స్డ్ టెక్నికల్ ట్రైనింగ్ సెంటర్ నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలకు బలమైన వేదిక అన్నారు.ఈ రెండు ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు కలిపి ఎల్లారెడ్డిని విద్యారంగంలో రాష్ట్రానికి ఆదర్శంగా నిలిపే దిశగా మదన్ మోహన్ చేస్తున్న ప్రత్యేక కృషికి ఎల్లా రెడ్డి నియోజకవర్గ ప్రజల తరఫు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.